# రామప్పలో గుప్తనిధుల వేట

- గొల్లాల గుడిలోని శిల్పాలు ధ్వంసం
- పై కప్పు పగులగొట్టి లోపలికి చొరబడిన దుండగులు
- ఆలయం లోపల శివలింగాను పెకిలించిన వైనం



2లో..




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 23, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


# తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేసే వ్యాపారులపై.. నిఘా!

## కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు

## మద్దతు ధర ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: పత్తి పంట చేతికొచ్చే సమయం ఆసన్నమైంది. ఆరుగాలం కష్టించి రైతులు పత్తి పంట సాగుచేశారు. అధిక వర్షాలతో కొంత మేరకు దిగుబడి తగ్గింది పెట్టుబడులు పెద్ద మొత్తంలో పెట్టారు ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపో వడంతో పత్తి రైతులు దిగాలు చెందుతు న్నారు. భారీ వర్షాలకు పత్తి పంటలో నీరు నిల్వ ఉంది. అధిక పదును ఉండడంతో మొక్కకు ఉన్న గూడా, పూత రాలిపోయింది. నీరు నిల్వ ఉన్న చోట పత్తి మొక్క మొదలు ఎండిపోయింది. దీంతో రైతులు నష్టపో యారు. వర్షాలకు పత్తి మొక్కలు ఒరిగి పోయాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడంతో పటుచోట్ల మొక్కలు చనిపోయాయి. వర్షాలకు గడ్డికూడా విపరీతంగా పెరిగింది. ఇదే పద్యంలో పచ్చ దోమ, తెల్ల దోమ, పురుగు ఉండడంతో చేనును రక్షిం చేందుకు విపరీతంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడ్డిని తొలగించేందుకు అధిక ఖర్చు వచ్చింది. యూరియా దుక్కి మందు పిచికారి చేశారు. ఎకరానికి 20 నుం చి 25 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు పేర్కొం టున్నారు.

పెద్దమొత్తంలో గూడ, పూత రాలడంతో ఎకరానికి దిగుబడి తగ్గి నష్టాలపాలు అవుతున్నామని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు ఎకరానికి 50 వేల వరకు పెట్టుబడి పెట్టారు. భారీ వర్షాలకు పత్తి పంట దెబ్బతిన్న మాట వాస్తవమేనని అధికారులు అంటున్నారు. వర్షాలకు నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. జిల్లాలో పత్తి పంట చేతికొచ్చే సమయం ఆసన్నమైనందున కోనుగోళ్ల నిమిత్తం భారత పత్తి సంస్థ కసరత్తు చేస్తుంది. దళారుల చేతుల్లో రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నారు. వ్యాపారులు ఎక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము ఈ ఏడాది పొడవు గింజ పత్తి క్వింటాకు రూ. 7,521, మధ్యస్థ గింజ పత్తి క్వింటాకు రూ. 7,121గా మద్దతు ధరలను ప్రకటించింది. మద్దతు ధరలు ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో క్వింటాల్కు 8000 నుంచి 10000 వరకు ధర పలుకుతుంది. కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన ధర కంటే ఇప్పుడు 2000 రూపాయలు వరకు అధికంగా మద్దతు ధర ఉండటంతో బహిరంగంగానే అమ్మేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. కోనుగోళ్ల ప్రారంభమైన తర్వాత మధ్య దళారీలు, వ్యాపరస్తులు, సిండికేట్‌గా మారి ధరలు తగ్గిస్తే రైతులు నష్టపోతారన్న ఉద్దేశంతో తొలిదశలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు భారత పత్తి సంస్థ కృషి చేస్తుంది.



2 లో..

# ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామ పంచాయతీలు

## ఏడాది గడిచినా విడుదల కాని నిధులు




- నెలల కొద్ది బకాయిలో ఉన్న సిబ్బంది జీతాలు
- పేరుకుపోతున్న పారిశుద్ధ్యం...ప్రభలుతున్న వ్యాదులు..
- పేరుకే ప్రత్యేకాధికారులు..భారమంతా కార్యదర్శులపైనే..
- మరికొద్ది రోజుల్లో బతుకమ్మ పండుగ
- నిధులు కోసం కార్యదర్శుల మల్లగుల్లాలు

ప్రభాతవార్త- చెన్నారావుపేట: పల్లెలో ప్రగతికి పట్టుకొమ్మలుగా భావించే నాటి రోజులకు భిన్నంగా నేడు గ్రామాలు నిధులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. అభివృద్ధి పనులు దేవుడెరుగు, రోజువారి కార్యక్రమాలు చేపట్టేందుకు చేతిలో చిల్లి గవ్వ లేక పంచయతీ కార్యదర్శులు మల్ల గుల్లాలు పడుతున్నారు.

8 లో..

# కౌన్సిల్ సమావేశం వేళ.. కార్పొరేటర్లకు కూల్ ఆఫర్లు




- నిధులతో ఎర.. విహార యాత్రలకు లక్షల్లో ప్రతిపాదనలు
- దగ్గర పడుతున్న పదవీ కాలం.. పెద్దలకు తలనొప్పి
- బల్దియాలో ఉద్యోగాల దండోరాలపై విమర్శలు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పాలన, అభివృద్ధి అయోమయ స్థితిలో ఉంది. ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం దగ్గర పడుతుండడంతో మంగళవారం బల్దియాలో జరిగే కౌన్సిల్ సమావేశంలో తమకు అనుకూల నిర్ణయాలు తీసుకునేందుకు గాను పార్టీలకతీతంగా ఒక్కటవుతున్నారు.

16లో..

# తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేసే వ్యాపారులపై నిఘా

(మొదటి పేజీ తరువాయి..)

ఏఏ నియోజకవర్గాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారో మూడు నాలుగు రోజుల్లో స్పష్టత రానుంది. వర్షాలు కురిసినప్పటికీ ఉమ్మడి జిల్లాల్లో ఎకరానికి ఎనిమిది క్వింటాల నుంచి 14 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పంటల సాగులో రైతులే ఎక్కువ శాతం రసాయనాలు కుమ్మరిస్తున్నారు. సేంద్రీయ ఎరువుల కంటే రసాయనిక ఎరువులు వాడకమే ఎక్కువగా ఉండటంతో దిగుబడులే పరమావధిగా ఎరువులు కుమ్మరిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల పంటలకు ప్రతి సంవత్సరం ఆరు లక్షల మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది. కాంప్లెక్స్ ఎరువులను ఎక్కువగా వాడుతున్నారు. సేంద్రియ ఎరువుల వాడకం తగ్గటానికి పశుసంపద కూడా తగ్గడం కారణంగా చెప్పవచ్చు. వర్మీ కంపోస్టు వంటి ఎరువు అందుబాటులో లేకుండా పోతుంది. రైతులు అధిక దిగుబడి సాధించాలని ఉద్దేశంతో పెట్టుబడులు పెంచుతూ పోతున్నారు. తప్ప అధిక రసాయనాలు వాడటంతో జరిగే నష్టాన్ని గమనించడం లేదు. భూమిలోఉన్న పోషకాలు ఏంటో తెలియక రైతులు పంట దిగుబడులు పెరుగుదల పైన దృష్టి సారించి ఎరువులు వాడకాన్ని ప్రతిఏటా పెంచుతూ పోతున్నారు. ప్రతి సంవత్సరం వేసవిలో రైతులు భూసార పరీక్షలు చేయించి ఫలితాల ఆధారంగా జీవన సంబంధ ఎరువులు వేసుకుంటే మంచిగా ఉంటుంది. వర్షాలు పడగానే పచ్చి రొట్టె జనుము వంటి వాటిని చల్లుకోవాలి. పెంచి కలియ దున్నితే అవసరమైన నత్రజని అందుతుంది. శాస్త్రవేత్తల సలహాలు కూడా తీసుకోవాల్సిన అవసరం రైతులపై ఉంది. ఏది ఏమైనప్పటికీ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించే సేంద్రియ ఎరువుల వాడకాన్నిపెంచితేనే ఆశించిన పంట దిగుబడి పొంది పెట్టిన పెట్టుబడిరావడంతో పాటు రైతులకు లాభాలు వస్తాయి ప్రభుత్వము ఈ సారి ముందస్తుగానే మేల్కొని పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేసే వ్యాపారులపై నిండిగా ఉంచినట్లు సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

# పీహెచ్‌సీలో సిబ్బంది నియామకం




వార్త ప్రభావం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం పీహెచ్‌సీలో సిబ్బంది లేక రోగులు పలు ఇబ్బందులు పడుతున్న దృశ్య ప్రభాతవార్తలో ఈనెల 9వ తేదీన " ల్యాబ్ టెక్నిషియన్ ఖాళీ... ఫార్మసిస్ట్ ఖాళీ " అనే శీర్షికన ప్రభాతవార్తలో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దుమ్ముగూడెం పీహెచ్‌సీలో డిప్యూటేషన్‌పై ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్ నియమించారు. ల్యాబ్ టెక్నిషియన్‌ను కూడా నియమించగా ఇంతవరకు ల్యాబ్ టెక్నిషియన్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టలేదు. దుమ్ముగూడెం మండలంలోని 24 గంటలు ఆసుపత్రి అయిన దుమ్ముగూడెం పీహెచ్‌సీలో గత రెండు నెలల క్రితం జరిగిన ఉద్యోగస్తుల సాధరణ బదిలీలో ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్ట్, ఇద్దరు స్టాఫ్ నర్సులు బదిలీలపై వెళ్లడంతో ఖాళీ అయిన ఆ పోస్టులలో ఎవరిని నియమించకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాగా వార్త పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు డిప్యూటేషన్‌పై సిబ్బందిని నియమించారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు మెరుగయ్యాయి. కాగా ఆసుపత్రికి వచ్చే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్ టెక్నిషియన్‌ను అధికారులు నియమించిన ఇంతవరకు జాయిన్ అవ్వకపోవడంతో రక్తపరీక్షలు చేయించుకునే రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ల్యాబ్ టెక్నిషియన్ కూడా త్వరితగతిన నియమించి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రోగులు విజ్ఞాప్తి చేశారు.

# అధ్యయనం ఆచరణకు దిక్సూచి ఏచూరి

## ఏచూరి మరణం భారత రాజకీయాలకే తీరని లోటు

**వైరా, సెప్టెంబర్22,ప్రభాతవార్త:**

అధ్యయనం ఆచరణకు దిక్సూచిగా సీతారాం ఏచూరి జీవితం భావితరాలకు మార్గదర్శకం అని వైరా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత అన్నారు. ఆదివారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో వైరా స్టడీ సర్కిల్ సభ్యులు సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్,సమత మాట్లాడుతూ విద్యార్థిగా జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఏచూరి మరణం వరకు అధ్యయనంలో అగ్రశ్రేణి విద్యార్థిగా నిలిచిన యోధుడు అని అన్నారు. అధ్యయనం ఆచరణ మేలవిపు గొప్ప మేధావిగా ఏచూరిని నిలిపింది అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధికి సైతం భయపడని వ్యక్తి ఏచూరి అని అన్నారు. పేదలు, ప్రజాస్వామిక వాదులకు ప్రభుత్వ విధానాలు ఉపయోగపడాలని, నిరంతరం పాటుపడిన వ్యక్తి అని చెప్పారు. ఎస్ఎఫ్ఐ నుంచి సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా దశాబ్దాలపాటు ఆయన ప్రజల కోసమే పనిచేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు, పారుపల్లి కృష్ణారావు, నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

**కారేపల్లి, సెప్టెంబర్ 22,, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలు చరణ్యమని సీపీఐ ఐ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు మండల కార్యదర్శి కే నరేంద్రలు ఉన్నారు. ఆదివారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి 1,2 సిపిఐ ఎం గ్రామ శాఖ మహాసభలు జరిగాయి. ఈ మహాసభలలో నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టని బూర్జువా పార్టీలు అధికారం కోసం ప్రజల మధ్య విభజన సృష్టిస్తాయని విమర్శించారు. ప్రజల అప్రమత్తంగా ఉండి ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే వారికి మద్దతు పలకాలని కోరారు. గత బీఆర్ఎస్



ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలంతో తగిన మూల్యం చెల్లించుకుందని, అదే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం నడవ వద్దని హితవు పలికారు. సింగరేణి ప్రభావిత గ్రామాలైన ఉసిరికాయలపల్లి భాగ్యనగర్ తండా పోలంపల్లి లకు నిరంతరం మౌలిక వసతులు కల్పన, అభివృద్ధ పనులను సింగరేణి కాలరీస్ సంస్థ చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు మహాసభలో ప్రారంభ సూచికంగా సిపిఎం పతాకాన్ని సీనియర్ నాయకుల ఆవిష్కరించారు. అనంతరం ఉసిరికాయలపల్లి శాఖ 1 కార్యదర్శిగా తేజావత్ చందర్, శాఖ 2 కార్యదర్శిగా దాసరి సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భానోత్ బన్సీలాల్, నాయకులు దాసరి మల్లయ్య, పోతురాజు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిశు సేవా అభివృద్ధి సేవా పథకం

## అంగన్వాడీలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో పని చేస్తున్న అంగన్వాడీ కేంద్రాలు భీమాదేవరపల్లి ప్రాజెక్టు 220 సెక్టార్‌లో 39 సెంటరులు ఉండగా సెంటర్లో నుండి గర్భవతులకు బాలింతలకు రోజు గుడ్డు భోజనం, పాలు, 7వ నెల నుండ ఇ 3 ఏండ్ల వరకు నెలకు 16 పచ్చి గుడ్లు, ఒక బాలమృతం తరువాత బడికి వచ్చే పిల్లలకు అక్షయ పాత్ర నుండి వచ్చే భోజనం ఇవ్వడం జరుగుతుందని టీచర్లు సూపర్ వైజర్ అన్నారు. అదే తరుణంలో బడికి వచ్చే విద్యార్థులకు భోజనంతో పాటు ఉడికించిన గుడ్డు, పప్పు, అన్నం ఇస్తూ శుభ్రతతో పాటు ఆట పాటలతో విద్యాభ్యాసం చేస్తున్నట్లు అంగన్వాడీ టీచర్లు తెలిపారు.

# వర్షకాలం ముగింపులో గొర్లుకు నట్టల మందు టీకాలు వెంటనే వేయించాలి

## గొర్లకాపరి విభాగం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండల కేంద్రంలో విలేఖర్లతో గొర్లకాపర్ల విభాగం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. వర్షకాలం ముగుస్తున్న ఇప్పటికీ గొర్లకు నట్టాల మందు, వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం ఎలాంటి టీకాలు వెయ్యలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం గొర్లకాపర్లపై చిన్న చూపు తగదని అన్నారు. వెంటనే గొర్లకు టాకాలు, మందులు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపర్ల విభాగం జిల్లా కన్వీనర్ ముస్కే వెంకటేష్ యాదవ్, ముస్కి కుమారస్వామి, తిరుపతి, రవివర్మ, పల్లెబోయిన విజయ్, ఓదెలు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ని సద్వినియోగం చేసుకోండి


## రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు.. ఎస్ఐ రాజు కుమార్



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండలం స్థానిక పోలీస్ అధికారి రాజు కుమార్ మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌ని సద్వినియోగం చేసుకొని పరిష్కార మార్గాలని వెతకాలని, రాజీ పడితే ఇద్దరు గెలుస్తారని, రాజీ పడికపోతే ఒక్కరే గెలుస్తారని అన్నారు. గ్రామాలలో గేట్టు పంచాయతీలు, సివిల్ పంచాయతీలు, డ్రింక్ అండ్ డ్రైవ్, మైనర్ మొదలైన కేసులు అయిన వారు లోక అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఈనెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో ఇరుపక్షాలు రాజీ పడితే కేసు కొట్టివేస్తారన్నారు. గ్రామాల్లో కక్షలు లేకుండా ప్రజలు సామరస్యంగా ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై రాజు కుమార్ తెలిపారు.

# సీట్ లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో గత పది రోజుల నుండి 6, 4వ వార్డుల్లో కనీసం స్ట్రీట్ లైట్ లేక త్రీవ ఇబ్బందులకు గురవుతున్నట్లు కాలనీవాసులు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు చొరవ తలీసుకొని స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని పత్రిక ద్వారా కాలనీవాసులు తెలిపారు.

# విద్యుద్ఘాతానికి గురై యువకుడు మృతి

గార్ల, సెప్టెంబర్22 ప్రభాతవార్త:



తెగిపడిపోయిన విద్యుత్ తగిలి విద్యుద్ఘాతానికి గురై యువకుడు మృతి చెందిన విషాదఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గార్ల పూమ్యతండాకు చెందిన గుగులోత్ నితిన్(20) మండల కేంద్రంలోని అప్పసముద్రం పరివాహక ప్రాంతంలోని ఓరైతుకు చెందిన పంటపోలంలో పురుగుమందు స్ప్రే చేస్తున్న క్రమంలో విద్యుత్ తీగ తెగిపడి ఉండటాన్ని గమనించకపోవడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. చెతికి అందిన కొడుకు విద్యుత్ షాక్‌తో జీవత్సంలా పడిఉండటాన్ని చూసి తల్లిదండ్రులు బంధువులు గుండెలు బాదుకుంటు రోదిస్తుతీరు అందరిని కంటనీరు పెట్టించాయి. యువకుడు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఎస్సై జీనత్‌కుమార్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

**విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యమే:**

విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా యువకుడు మృతిచెందాడని వివిధ రాజకీయపార్టిల నాయకులు ఆరోపించారు. గతంలో ఇదే ప్రాంతంలో విద్యుత్ తీగ తెగిపడి విద్యుత్‌షాక్‌కు గురై పాడిగేదే మృతిచెందిందని, పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకున్నా పాపానపోవడం లేదని ఉన్నతాధికారులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిల రాణించాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



సింగరేణి స్థాయిలో జరుగుతున్న క్రీడాపోటీల్లో పాల్గొనే క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణంచాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. ఆదివారం వర్క్ పీపుల్స్ అండ్‌గేమ్స్ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. రీజినల్, కంపెనీలెవల్, కోలన ఇండియాలో రాణించి సింగరేణి సంస్థకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ పోటీల్లో కేవోసీ, జీఎం ఆఫీస్ టీమ్‌లలో క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్ఈ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 30వ తేదీన నిర్వహించతలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇఫ్టూ సంఘాల నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఆదెర్ల అంజయ్య పిలపునిచ్చారు. ఆదివారం స్థానిక సీఎహెచ్‌పీ వద్ద రైల్వే కాంట్రాక్టు కార్మికులు చలో హైదరాబాద్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, లాభాల్లో బోనస్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి. మహేందర్, లక్ష్మణ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

నేడు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పార్టీ శ్రేణులను, కార్యకర్తలను, ప్రజాప్రతిథులను, ప్రజలను కోరారు. సోమవారం మండలంతో పాటు పట్టణంలోని మకుందాపురం, మెడికుంట, ఇల్లెందులపాడు, బుగ్గవాగు, బొజ్జాయిగూడెంలలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 8గంటలకు పర్యటన ప్రారంభం కానుందని తెలిపారు. పర్యటన అనంతరం నియోజకవర్గ స్థాయి రివ్యూ సమావేశం ఉదయం 11.30 ప్రారంభమవుతుందని అన్నారు.

# దామెర చెరువును కాపాడేదెవరు

### యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

పరకాల,ప్రభాతవార్త:



చెరువులు,కుంటలు,నాళాలు తమకేది కాదు అతీతమన్నట్లు కొందరు బరితెగించి యదేచ్ఛగా ఎఫ్టీఎల్,బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపడుతున్నారు.దీనిలో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువులు,కుంటలు నాలాలలో ఉన్న అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపేందుకు హైడ్రా కమిటీనీ తీసుకువచ్చి అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ కబ్జారాయుళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు.అయితే పరకాల పట్టణంలో 236 ఎకరాలలో పురాతనమైన దామెర చెరువు ఉంది.అయితే ఈ చెరువు ఎఫ్టీఎల్ చుట్టుపక్కల ప్రాంతం అంతా బఫర్ జోన్ పరిదిలో ఉంటుంది.కాని కబ్జారాయుళ్ల మాత్రం తమకు శ్రీప్టిఎల్ బఫర్ అంటే లెక్కేలేదనే విదంగతా గతంలోనే ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టిన సంఘటులు ఉన్నాయి..దీని అదనుగా చూసుకొని అక్రమ నిర్మాణాదారులు, కబ్జారాయుళ్లు బరితెగించి మరీ భారీ భవనాలు నిర్మిస్తున్నారు.ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు,ఇరిగేషన్ అధికారులు పురపాలక సంఘం అధికారులు మాత్రం ఇక్కడ కన్నెత్తి చూసిన పాపాన పోలేదు.దీని అదనుగా చూసుకొని అక్రమ నిర్మాణ దారులు యదేచ్ఛగా నిర్మాణాలు కొనసాగిస్తూనే ఉన్నారు.అయితే గత రెంగేళ్ల క్రితం భారీ వర్షాలు పడి పెద్ద ఎత్తున వరద రావడంతో దామెచ చెరువు కింద ఉన్న మమత నగర్,మాదారం శ్రీనివాస కాలనీలో వరద నీటిలో కొన్ని ఇండ్లు వాహనాలు కొట్టుకుపోయి భారీగా ఆస్తి నష్టం కూడా చోటు చేసుకుంది.ఇటీవల ఎమ్మెల్యే ఉన్నత అధికారులు దామెర చెరువును సందర్శించి అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని గొప్పలు చెప్పి అంతటితో చేతులు దులుపుకున్నారు.అయితే ఇప్పటికైనా దామెర చెరువు అక్రమించిన నిర్మాణాలను కూల్చివేసి అక్రమ నిర్మాణ కారకులపై కేసు నమోదు చేసి దామెర చెరువును కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

**పల్లె చెరువు అక్రమాలపై హైడ్రా దృష్టి సారించేనా**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెరువులు,కుంటలు కాపాడడానికి హైడ్రా కమిటిని నెలకొల్పి అక్రమ నిర్మాణదారుల భరతం పడుతున్నారు.అయితే హైడ్రా కమిటికి దామెర చెరువు ఆక్రమణలపై ఎన్నో పిర్యాదులు స్థానికులు చేశారు.దామెర చెరువు ఎఫ్టీఎల్,బఫర్ జోన్ ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిని గుర్తించి కూల్చివేసి వారికి సహకరించిన అధికారులు,నాయకులపూ కేసులు నమోదు చేసి దామెర చెరువను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# సింగరేణి కార్మికులకు అండాగా ఉంటాం..

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:



సింగరేణి కార్మికులకు 33శాతం లాభాల్లో వాటా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం సంతోషకరమని , సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండాగా ఉంటుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.కోయగూడెం ఉపరితగని ఆవరణలో ఆదివారం జరిగిన ఐఎన్‌టీయూసీ ఫిట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు..సింగరేణిలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్న ఎవరు గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన భాగంగా కొల్‌బెల్ట్ ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ అనుబంధ యూనియన్ ఐన్‌టీయూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరిక మేరకు కాంట్రాక్ట్ కార్మికులకు 25వేల మందికి 5వేల చొప్పున ప్రభుత్వం ప్రకటించదని అన్నారు. ఇల్లందు ఏరియాలో పుసపల్లి మైన్ క్లియరెన్స్ కూడా రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, సింగరేణి ఛైర్మన్ బలరాం కేంద్ర మినిస్టర్లను కలవడంతో ఈ నెల 23వ తారీఖు వరకు పూసపల్లి మైన్‌కు క్లియరెన్స్ కూడా రాబోతుందన్నారు. 250 గజాలలో సొంత ఇంటి కల గురించి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, నిరంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పలుమార్లు చర్చించి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆరు జిల్లాలలో కలెక్టర్లకు సింగరేణి కార్మికులకు 250 గజాల ఇంటి స్థలం గురించి కలెక్టర్లకు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో లెటర్ పంపించారని అన్నారు.ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్,ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ రాకం అశోక్, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు,డిప్యూటి జనరల్ సెక్రటరీ మహబూబ్, ఇల్లందు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంకిపాటి రామారావు, కేటీసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాములు,బాసు, జేకే ఓసీ ఫిట్ సెక్రటరీ నవీన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బాబురావు, వర్కమెన్ ఇన్స్పెక్టర్ మైనింగ్ మేకల శంకర్, సత్యానారయణ, కాంగ్రెస్ నాయకులు మంగీలాల్, రెడ్యానాయక్, పోషాలు, పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

కారేపల్లి, సెప్టెంబర్ 22,, ప్రభాతవార్త :



ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలు చరణ్యమని సీపీఐ ఐ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు మండల కార్యదర్శి కే నరేంద్రలు ఉన్నారు. ఆదివారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి 1,2 సిపిఐ ఎం గ్రామ శాఖ మహాసభలు జరిగాయి. ఈ మహాసభలలో నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టని బూర్జువా పార్టీలు అధికారం కోసం ప్రజల మధ్య విభజన సృష్టిస్తాయని విమర్శించారు. ప్రజల అప్రమత్తంగా ఉండి ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేసే వారికి మద్దతు పలకాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలంతో తగిన మూల్యం చెల్లించుకుందని, అదే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం నడవ వద్దని హితవు పలికారు. సింగరేణి ప్రభావిత గ్రామాలైన ఉసిరికాయలపల్లి భాగ్యనగర్ తండా పోలంపల్లి లకు నిరంతరం మౌలిక వసతులు కల్పన, అభివృద్ధ పనులను సింగరేణి కాలరీస్ సంస్థ చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు మహాసభలో ప్రారంభ సూచికంగా సిపిఎం పతాకాన్ని సీనియర్ నాయకుల ఆవిష్కరించారు. అనంతరం ఉసిరికాయలపల్లి శాఖ 1 కార్యదర్శిగా తేజావత్ చందర్, శాఖ 2 కార్యదర్శిగా దాసరి సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భానోత్ బన్సీలాల్, నాయకులు దాసరి మల్లయ్య, పోతురాజు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# వందనం పంచాయతీలో కిరికిరి

**తాజా కార్యదర్శి తీరుపై మాజీ కార్యదర్శి విసుగు**

**లక్షలు పెట్టి పనులు చేయించా**

**తాజా కార్యదర్శి ఇవ్వనని అంటున్నాడు**

**తాను 50రోజులుకు రూ. 70వేలు డ్రా చేసుకున్నాడు**

**7 నెలలు అవుతున్న డబ్బులు కొట్టడం లేదు**

**పై అధికారులు చేప్తె కొట్టాలని రూల్ ఏమైనా ఉందా**

**నిన్ను ఎవ్వడు పెట్టుబడి పెట్టమని చెప్పారు**

**దిక్కున కాడ చెప్పకో అంటూ బెదిరింపులు**

**ఆవేదనలో వందనం మాజీ పంచాయతీ కార్యదర్శి మహేష్**




**చింతకాని, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ పనులు కుంటుపడకుండా పంచాయతీ అభివృద్ధి కోసం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను పరిష్కరించడం కోసం అప్పులు తెచ్చి రూ. లక్షల్లో పెట్టుబడి పెట్టానని, అలా 7నెలల పాటు సుమారు రూ. 2లక్షలు 70వేల వరకు అప్పు తెచ్చి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ డిజిల్, పైప్‌లైన్‌లు లీకేజి, గేట్‌వాల్ లీకేజీ, నీటి ఎద్దడి రాకుండా పెట్టుబడి పెట్టి పని చేయించానని, ఇప్పుడున్న పంచాయతీ కార్యదర్శి డబ్బులు ఇవ్వటం లేదని గతంలో పనిచేసిన వందనం పంచాయతీ కార్యదర్శి చెవుల మహేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని వందనం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పాటు చెవుల మహేష్ పని చేశారు. ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారుల పరిపాలనలో సుమారు 7నెలల పాటు పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయక పోవడంతో అప్పు తెచ్చి సుమారు రూ. 2లక్షల 70వేలు పంచాయతీ అభివృద్ధికి పెట్టుబడి పెట్టానని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి కావడంతో అప్పటి నుంచి నుంచి రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ అధికారి పరిపాలన కొనసాగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి నుంచి నేటి వరకు ప్రత్యేక అధికారులు పరిపాలన గ్రామాల్లో నడుస్తుంది. ఈ 7నెలల వ్యవధిలో గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీలకు నిధులు మంజూరు చేయక పోవడంతో అప్పులు తెచ్చి పంచాయతీలో సంబంధించిన నీటి ఎద్దడి బలంగా ఉన్నటువంటి గ్రామపంచాయతీలో అటువంటి నీటి ఎద్దడి లేకుండా ప్రజల నిత్యం ఎదుర్కొంటున్నా తాగునీరు సమస్యను పరిష్కరించే వాడినని తెలిపారు. అదే విధంగా ట్రాక్టర్ డీజిల్, పైప్‌లైన్‌లో లీకేజీ గేట్ వాల్స్ లీకేజీ అధికారికి, అనాధికారిక ఇతరత్రా పనులు చేయించానని వాటికి సంబంధించిన బిల్లులు ఖర్చులు సుమారు 7నెలల వ్యవధిలో రూ. 2లక్షల 70వేలు అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టడం జరిగిందని మహేష్ తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయడంతో తాను బోనకల్ మండలం కలకోట పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయ్యానని తెలిపారు. ఈ లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి పంచాయతీకి కొంత మేరకు నిధులు మంజూరు కావడం జరిగిందని, వాటిలో నుంచి పంచాయతీకి తక్షణ అవసరమైన నిధిని ఉంచుకొని మిగిలిన కొంత మేర డబ్బులు నాకు కట్టమని అడుగుతుంటే ప్రస్తుతం కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీనివాసరావు నిన్ను ఎవ్వడు పెట్టమన్నాడు. అధికారులు చెప్తె పెట్టాలని రూల్ ఉందా... నువ్వు దిక్కున్న కాడ చెప్పుకో నేను నీకు డబ్బులు కొట్టేది లేదంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని అన్నారు. తాను 50 రోజులకు 70వేలు ఖర్చు పెట్టానని, తన డబ్బులు ముందు కొట్టుకోవాలని ఆ తర్వాత పంచాయతీలో ఇతర పనులు ఉన్నాయని, వాటికి మాత్రమే ఖర్చు పెడతాను తప్ప ఖర్చు పెట్టిన డబ్బులను నేను కొట్టనని, సదరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు చెప్తున్నాడంటూ మహేష్ వాపోయాడు తన ఆర్థిక పరిస్థితి దయానీయంగా మారిందని, తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరుగుతున్నాయని ఇట్టి విషయంపై స్పెషల్ అధికారి ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్ళి వారి సమక్షంలోనే ప్రస్తుత పంచాయతీ కార్యదర్శిని మందలించినా గాని నేను ఎవ్వరు చెప్పినా వినను నేను చేసేదే లేదంటూ బీష్మించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పు వడ్డీలు భారమైపోతున్నాయని నిరుపేద కుటుంబానికి చెందిన నాకు బ్రతుకు జీవనం కూడా ప్రమాదకర స్థాయికి చేరిందని పంచాయతీ కార్యదర్శి చెవులు మహేష్ మన స్థాపనకు గురవుతున్నాడు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తనకు రావలసినటువంటి పంచాయతీలో డబ్బులు ఇప్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**- దఫాలవారీగా జమ చేయిస్తా.... : స్పెషల్ అధికారి వీరభద్రం నాయక్**

పంచాయితీలో నిదులు లేక ముందస్తుగా పంచాయితీ అభివృద్ధి కోసం పెట్టుబడి పెట్టిన పంచాయితీ కార్యదర్శి చెవుల మహేష్‌కి ప్రస్తుతం కార్యదర్శి డబ్బులు ఇవ్వటం లేదని దానిపై వార్త స్పెషల్ అధికారి వీరభద్రం నాయక్‌ను వివరణ కోరగా గ్రామ పంచాయితీకి వచ్చే నిధులలో దఫా దఫాలుగా గతంలో పెట్టుబడి పెట్టిన పంచాయతీ కార్యదర్శి చెవులు మహేష్‌కు జమచేస్తామనని ఆయన తెలిపారు.

## గాలి దుమారానికి నేలకొరిగిన భారీ వృక్షం

**భద్రాచలం-చర్ల రహదారిపై రాకపోకలకు అంతరాయం**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలంలోని ఆదివారం సాయంత్రం గాలి దూమరంతో కూడిన వర్షానికి చిన్న బండి రేవు గ్రామ సమీపంలో భద్రాచలం-చర్ల ప్రధాన రహదారిపై ఒక భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో ఆ ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న అధికారులు భారీ వృక్షాన్ని తొలగించారు. దీంతో సుమారు 2 గంటల పాటు నిలిచిపోయిన వాహనాల రాకపోకలు పునరుద్ధరణ అయ్యాయి. అలాగే విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

## సాదు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ



**ఖమ్మం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

నగరంలోని వెంకటేశ్వరనగర్, బొక్కల గడ్డ, కరుణగిరి, ధంసలాపురం కాలనీ వరద బాధితులకు స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయం 1990బ్యాచ్ విద్యార్థులు, కాంగ్రెస్ నాయకుడు సాదు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర వస్తువులను ఉచితంగా అందజేశారు. స్థానిక వెంకటగిరి ప్లైఓవర్ సమీపంలోని గోదామ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితులకు వాటిని అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో జిల్లా మంత్రులు తుమ్మల పర్యవేక్షణలోజిల్లా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానకుమార్, రవీందర్, ప్రభాకర్, రాంబాబు, శ్రీనివాస్, వెంకట్, వీర ప్రకాష్, రవికుమార్, ఎం.నాగేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో పోలీసుల తనిఖీలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :**

మణుగూరు మండలంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు వార్షికోత్సవాల నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లతో పాటు రామానుజవరం, విజయనగరం, పీవీకాలనీ క్రాస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై మేడా ప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించి సోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**- అత్యున్నతస్థానంలో నిలబడాలి**

**- మణుగూరు శ్రీవిద్యకృష్ణవేణి జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్‌డే వేడుకల్లో డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :**





విద్యార్థులు మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని స్నేహాగార్డెన్స్ నందు నిర్వహించిన శ్రీవిద్య కృష్ణవేణి జూని యర్ కాలేజీ ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సోషల్‌మీడియా, మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. జీవితంలో అత్యున్నత స్థానంలో నిలబడాలనే లక్ష్యంతో చదువుకోవాలన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్ మాట్లాడుతూ.. పట్టుదలతో విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా 2023-24 విద్యాసంవత్సరంలో రాష్ట్రస్థాయి, డివిజన్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకుట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి.సారంగపాణి, బద్దం శ్రీనివాసరెడ్డి, నూకారపు రమేష్, ప్రిన్సిపాల్ పి.నాగేశ్వరరావు, అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంతి ఉద్యోగుల సమ్మేళనం

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



ఉద్యోగరీత్యా సుదీర్ఘకాలం శాఖపరమైన సేవలను అందించి విశ్రాంతి జీవితం గడుపుతున్న విశ్రాంతి ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం అభినందనీయమని సమాచార పౌర సంబంధాల శాఖ పూర్వపు సంచాలకులు బి.రాజమౌళి అన్నారు. ఆదివారం హన్మకొండ వడ్డేపల్లి జంక్షన్ సమీపంలో శ్రీమాత బంకేట్ హాలులో నిర్వహించిన ఉమ్మడి వరంగల్‌జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విశ్రాంతి ఉద్యోగులలో ఆత్మీయ అనుబంధంతోపాటు ఆత్మ స్థైర్యం పెంపొందుతుందని శాఖ పరంగా జిల్లా స్థాయిలో ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం చేయడం తెలంగాణ రాష్ట్రంలో ప్రథమమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వినూత్న ధరణిలో కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం అందరిలో ఒక నూతన ఉత్తేజాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి దృక్పథం ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని విశ్రాంతి అధికారులు సిబ్బంది తమ అనుభవాలను అభిప్రాయాలను పాలుపంచుకున్నారు. విశ్రాంత అధికారులు పాకాల భాస్కర్, ముర్తుజా, వెంకటనారాయణ, మల్లయ్య, ఇమ్మానియేల్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, సారయ్య, చంద్రమౌళి, సుధాకర్, దేవేందర్‌రెడ్డి, సుదర్శన్, వయోవృద్ధులు కట్టయ్య పాల్గొన్నారు.

## సన్మార్గ జీవనానికి ఆధ్యాత్మిక చింతన అవసరం

నెక్కొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



సమకాలీన సమాజంలో సన్మార్గమైన జీవన విధానానికి ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్‌శాస్త్రీ అన్నారు. ఆదివారం తమిళనాడు, తిరువన్నామలైలో నిర్వహించిన హిందూ దేవాలయాలు, ఆధ్యాత్మిక జ్యోతిషుల సమ్మేళనంలో తెలంగాణ ప్రాంతం నుంచి హాజరైన జ్యోతిష వాస్తు బ్రహ్మ శ్రవన్ శాస్త్రీ గ్రహదోషాలు, ఆధ్యాత్మిక పరిష్కారాలు అనే అంశంపై మాట్లాడారు. హిందూ దేవాలయాలు, ఆధ్యాత్మిక జ్యోతిషుల సమ్మేళనాలు నిర్వహించడం ద్వారా దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో దేవాలయాలలో నెలకొన్న పరిస్థితులు వివిధ సమస్యల పరిష్కారానికి ఆధ్యాత్మిక జ్యోతిష్యులు సూచిస్తున్న మార్గాలపై మరింత అవగాహన పెరుగుతుందన్నారు. హిందు సనాతన ధర్మంలో వివిధ సమస్యలను పరిహార క్రియలు సూచించారని, ఈ పరిహారాలు ఆచరణలో సత్వర ఫలితం ఇవ్వాలంటే ఆధ్యాత్మిక మార్గంలో నడవడం ఎంతైనా అవసరమన్నారు. వాస్తు వేద, ఆధ్యాత్మిక జ్యోతిష పండితులు సూచించే పరిహారాల ఫలితాలు శ్రీఘ్రంగా పొందాలంటే ఆలయాలను సందర్శించడంతో పాటు నవవిధభక్తి మార్గాలలో పయనించాలని సూచించారు. ఇంటర్నేషనల్ హిందూ టెంపుల్స్, స్పిరిచువల్ ఆస్ట్రాలజర్స్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ విశ్వనాథన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల నుంచి పలువురు ఆధ్యాత్మిక గురువులు,జ్యోతిషులు హాజరయ్యారు.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

పరకాల,ప్రభాతవార్త:



కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరచిన విధంగా రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పరకాల నియోజక వర్గంలోని రేషన్‌డీలర్లు ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డికి ఆదివారం వినతి పత్రం అందజేశారు.రేషన్ డీలర్లు మాట్లాడుతూ డీలర్లందరికి గౌరవ వేతనం చెల్లించాలంటూ అదేవిధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరామన్నారు.కాంగ్రెస్ ఎన్నికల సమయంలో డీలర్లకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల,సంగెం,నడికూడ మండలాల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు వాణి రాజు, పోచయ్య, శంకర్‌రావు, రాజేందర్‌రెడ్డి,ఉమేందర్‌గౌడ్,సర్వేశంలు పాల్గొన్నారు.

## ప్రజా గ్రంధాలయ దశాబ్ది ఉత్సవాలు

**- కంప్యూటర్ యుగంలో తెలుగు పక్కదారి పడుతుంది : మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి**

**- చైతన్య దీప్తిని రాబోవు తరాలకు అందిస్తాం : ఓఎస్‌డి శ్రీనివాస్**

**- గ్రంథాలయతో పాటు సామాజిక సేవ : గ్రంధాలయ చైర్మన్ మాజీ జెడ్పిటిసి వంగరవి**

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :



కంప్యూటర్ యుగంలో తెలుగు దారి పట్టిన సాహితీ వేత్తలు కాపాడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం రోజున ముల్కనూర్ ప్రజా గ్రంధాలయ దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి సీఎం ఓ ఎస్డి శ్రీనివాస్ రాష్ట్ర గ్రంధాలయ చైర్మన రియాజ హాజరైన ఈ కార్యక్రమానికి హాజరై సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపి అనంతరం అతిథులు మాట్లాడుతూ పార్టీల అతీతంగా గత నాయకులు సహకారంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని అదే స్ఫూర్తితో ప్రజాబంధులయం ఏర్పడిందని ప్రవీన్‌రెడ్డి అన్నారు. చైతన్య దీప్తి భవిష్యత్తు తరాలకు అందించడం కోసం కృషి చేస్తామని స్వాతంత్ర్య పోరాట ఉద్యమంతో పాటు సహకార ఉద్యమం ఈ ప్రాంత ప్రజలకు ఉందని సీఎంఓఎస్ డి. వేముల శ్రీనివాస్ అన్నారు. సహకార స్ఫూర్తితో ఏర్పడిన ప్రజా గ్రంథాలయంతో పాటు భవిష్యత్తులో సామాజిక సేవను అందిస్తామని గ్రంథాలయ చైర్మన్ మాజీ జడ్పీటీసి వంగ రవి అన్నారు. అనంతరం జాతీయ కథల పోటీల విజేతలైన మొదటి బహుమతి " అమ్మా చిరునామా", ద్వితీయ "ఇసుకతైలం" , తృతీయ "దేగకథ" బహుమతులను విజేతలకు అతిధులు ప్రశంస పత్రము షీల్డ్ నగదు బహుమతి అందించారు. అనంతరం 'వీరనారి' కాకతీయ సామ్రాజ్య రాణి రుద్రమదేవి పుస్తకమును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, గ్రంథాలయ కమిటీ సభ్యులు, సాహితీ స్పందన ట్రస్ట్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు పేరుమార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**- ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాపరెడ్డిగా పేరు మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మణుగూరు ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు పేరు తెలుగువిశ్వవిద్యాలయానికి తొలగించడం అమానుషమైన చర్య అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో మహాత్మాగాంధీ వెంట నడిచిన మహానాయకులు పొట్టిశ్రీరాములు అని అన్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను తూచాతప్పకుండా పాటించి సభర్మతి ఆశ్రమంలో గాంధీ వెంట నడిచారన్నారు. అదేస్ఫూర్తితో హరిజనోద్ధరణ కార్యక్రమం ద్వారా హరిజనులు ప్రతి దేవాలయంలో ప్రవేశించేలా ఉద్యమం చేపట్టి సాధించారన్నారు. తెలుగుజాతి ఐక్యత కోసం 58రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అశువులుబాసిన పొట్టిశ్రీరాములు వంటి మహనీయుని పేరు మార్చే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయంపై అన్ని జిల్లాలు, మండలాల నుంచి ముఖ్యమంత్రికి, ప్రభుత్వ ప్రతినిధులకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ విషయంపై ఆర్యవైశ్యులందరూ ఏకమై భవిష్యత్తులో మరిన్ని ఆందోళనా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమని ఆయన తెలిపారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

శాయంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1979-80వ పూర్వ విద్యార్థులు సందడి చేశారు. ఆదివారం ఎస్వీకేకే ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 44 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని నాటి జ్ఞాపకాలను గురుతత చేసుకున్నారు. అనంతరం అనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కన్వీనర్ కే.రవికుమార్, పూజారి కొమురయ్య, అంకేశ్వరపు సాంబయ్య, పున్నం వీరారెడ్డి, వేముల అశోక్‌రెడ్డి, కుసుమ రాజేంద్రప్రసాద్, కోటి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిపి

**-మోతుకు తిరుపతిరెడ్డి**

శాయంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



శాయంపేట మండలంలోని మైలారం గ్రామానికి చెందిన దూదిపాల ఆదిరెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపిపి మోతుకు తిరుపతిరెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ మారపెల్లి మోహన్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, అరికెల్ల దేవయ్య, అదిదల సాంబరెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన ధర్మారెడ్డి

పరకాల,ప్రభాతవార్త:



మహబూబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ తండ్రి బానోతు కేవ్లా నాయక్ శనివారం మృతి చెందారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల ఊకల్ గ్రామ శివారులోని బాలాజి నగర్ తండాలో కొద్ది రోజులుగా అనో రోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కేవ్లా నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో వరంగల్ జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు,దొనికెల మల్లయ్య తదితరులు ఉన్నారు.

# గుత్తికోయలకు దుప్పట్లు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్



ఆదివాసీల సేవకే లయన్స్ క్లబ్ వివేకానందపురం

ఏరియా లీడర్ లయన్ దీపక్ భట్టాచార్జీ



**వెంకటాపూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ వివేకానందపురం మరియు వరంగల్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో లయన్స్ ఏరియా లీడర్ దీపక్ భట్టాచార్జీ చొరవతో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ వారు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా వెచ్చించిన నిధులతో ములుగు జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతం గుత్తికోయ ఆదివాసులకు లక్ష్మీదేవిపేట గ్రామంలో 400 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్టీపీసీ మానవ వనరుల జనరల్ మేనేజర్ ఎస్ఎన్ పాణిగ్రాహి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారి సహకారంతో ములుగు, ఆసిఫాబాద్ జిల్లాలోని నిరుపేద ఆదివాసీలకు రాబోయే చలికాలం దృష్టిలో ఉంచుకొని తమ సంస్థ తరపున సామాజిక బాధ్యతగా 2000 దుప్పట్ల పంపిణీ చేపట్టామని, రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో కూడా విస్తరించి ఉన్న లయన్స్ క్లబ్‌లు సహకరిస్తున్నాయని, వారి సేవలకు ధన్యవాదాలు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఏరియా లీడర్ లయన్ దీపక్, భట్టాచార్జీ మాట్లాడుతూ తమ క్లబ్ సభ్యుడైన పింగిలి నాగరాజు ములుగు ప్రాంత వాసీ కావడంతో గత ఐదు సంవత్సరాలుగా జిల్లాలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో 12 వందలకు పైగా దుప్పట్లు పంపిణీ చేయడం, గతంలో కొండాయి, ఏటూరు నాగారం, శనిగకుంట ప్రాంతాలలో వరదలు, అగ్ని ప్రమాదాలు జరుగగా మూడు లక్షల రూపాయల విలువగల సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. నాలుగు సంవత్సరాలుగా ఏటూరునాగారం కొమురంభీం నగర్ ఆదివాసీలకు ప్రత్యేకంగా ఒక లయన్స్ విద్యా కేంద్రం నడుపుతూ ములుగు జిల్లాలో తమ వివేకానందపురం క్లబ్ సేవలు అందిస్తున్న విషయం ఆయన తెలిపారు. ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పింగిలి నాగరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడంలో ఎంతగానో సహకరించిన ములుగు డీఎస్పీ రవీందర్‌కు, సిఐ శంకర్‌కు, ఎస్ఐ సతీష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మరియు వరంగల్ నుండి వచ్చిన సుమారు 35 మంది లయన్స్ సభ్యులు, ఎన్టీపీసీ సీనియర్ మేనేజర్ గౌతం సింగ్ భాటి ఉత్సాహంగా పాల్గొని వెంకటాపూర్ పరిధిలోని ఆరు గుత్తికోయ ఆవాస ఆదివాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు

*నల్లగొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:* జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలపడ సరైన విధానం కాదు అని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పానగల్లు ఒకటి, రెండు, మూడు వార్డులలో జరుగుతున్న సీపీఎం శాఖ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 నుంచి ఒక దేశం ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వ కేంద్ర క్యాబినేట్‌లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రైతు భరోసా, రుణమాఫీ కొంతమంది మాత్రమే రుణమాఫీ చేశారని, మిగిలిన రైతులందరికి కూడా రుణమాఫీ వర్తింప జేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దేశంలో బీజేపీ అను సరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆయన కార్య కర్తలకు పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం మాట్లాడుతూ ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలంటే ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభానికి ముందు ఆ పార్టీ జెండాను సీనియర్ నాయకులు మైల యాదయ్య ఎగురవేశారు. మహాసభలకు అధ్యక్ష



వర్గంగా మైల యాదయ్య ఆకిటి లింగమ్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహా, పట్టణ కమిటీ సభ్యులు దండంపల్లి సరోజ, రుద్రాక్ష శేఖర్, రుద్రాక్ష యాదయ్య, దండెంపల్లి దశరథ, రుద్రాక్ష రామచంద్రు, బుజ్జమ్మ, సాగర్ల మల్లయ్య, ఠాకూర్ కవిత, జానయ్య, నర్సింహా, ఉయ్యాల గోపయ్య, లక్ష్మి, గండమల్ల రాములు, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

# టెండర్లలో గుత్తేదారు చక్రం..!

**- ఆసుపత్రికి ఇంప్లాంట్స్ సరఫరా..!!**

*ప్రభాతవార్త - నల్లగొండ:* నల్లగొండ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో రోగులకు సరఫరా చేసి ఇంప్లాంట్స్ సరఫరా చేసే గుత్తేదారు ఎంపికను అక్కడ పనిచేసే సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులు తనకు నచ్చిన ఓ గుత్తేదారుకి టెండర్ దక్కేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు సమాచారం. సీనియర్ అసిస్టెంట్ స్థాయి అండతో టెండర్లు వేసే రోజు సదరు గుత్తేదారు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అధికారులు చాంబర్‌లోనే ఉండి వేరే వాళ్లు వేయకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. దీనిపై ఆరోజు సీసీ కెమెరాలు ఫుటేజ్ పరిశీలిస్తే అక్కడ ఏం జరిగింది అనే విషయాలు పూర్తి స్థాయిలో వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కోణంలో ఉన్నతస్థాయి అధికారులు పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. టెండర్ల ప్రక్రియలో కేవలం ముగ్గురు మాత్రమే పాల్గొనేలా చేసే అందులో ఆధిపత్యం ఉన్న సదరు వ్యక్తికి టెండర్ దక్కి ంచుకోవడానికి మార్గం సుగమం చేసుకునేలా కసరత్తు జరిగినట్లు తెలిసింది. నేడో, రేపో జిల్లా జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో ఈ టెండర్లను ఓపెన్ చేయనున్నారని సమాచారం. పూర్తి నిబంధనలు పాటించిన గుత్తేదారులకు మాత్రమే టెండర్ దక్కేలా చూడాలని గుత్తేదారులు వాపోతున్నారు.

# రక్తదాతలకు ఇన్సూరెన్స్ సదుపాయం

*నల్లగొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్తదానానికి యువతను ప్రోత్సహించేందుకు రక్తదాన పరంగా వెనకంజలో ఉన్న ప్రాంతాలలో రక్తదాన శాతం పెంచేందుకు నెగటివ్ రక్తదాతలకు ఇన్సూరెన్స్ సదుపాయం ఇస్తూ వారిని ఇంకా ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర రక్తదాతల యూనియన్ పని చేస్తుందని మాతృదేవ, పితృదేవ భవ సంస్థ ఆర్గనైజర్ నవీన్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల ఆవరణలో జరిగిన ఉమ్మడి జిల్లా రక్తదాన వాలెంటీర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ నవీన్, షారోజ్, సుదర్శన్ రెడ్డి, ఫౌండేషన్ వేణుగోపాలచారి, ఫౌండేషన్ రాం వంశీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# ఎస్ఐ నుంచి ఎస్పీ దాకా

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :*



గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామంలోకి ఆదివారం నాడు ఐపీఎస్ పదోన్నతి పొందిన భూక్య రాంరెడ్డి నాయక్ దంపతులు విచ్చేస్తున్న శుభ సందర్భంగా గోవిందరావుపేట మండల మెడికల్ ఆఫీసర్ చంద్రకాంత్ - నందిత దంపతులు వారి కూతురు - అల్లుడు, రాంరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి మనవరాలుతో పుష్పగుచ్ఛం అందజేయించారు. అదేవిధంగా హెల్త్ అసిస్టెంట్ భూక్య జంపయ్య, సునీల్, ప్రవీణ్, లఘుపతిలు గజమాల శాలువాలతో రాంరెడ్డి దంపతు లను, చంద్రకాంత్ దంపతులను ఘనంగా సత్కరించారు. 1989లో ఎస్ఐగా తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన భూక్య రాంరెడ్డి నాయక్ అంచలంచెలుగా ఎదిగి నేడు ఐపీఎస్ హోదాకు చేరుకున్నారు. పోలీస్ శాఖలో అసాధరణ ప్రతిభ కనపరిచినందుకు గతంలో పోలీస్ సేవ పథకం, పోలీస్ ఉత్తమ సేవ పథకం, ప్రధానమంత్రి ప్రాణ రక్షణ అవార్డు,పోలీస్ మహోన్నత సేవా పథకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కర్ణాకర్ రెడ్డి, కంచర్ల కృష్ణ ప్రసాద్, కొండి రమేష్, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబోయిన వెంకన్న, సునీల్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుంది

**ఆలేరు ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని, రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆలేరులోని ఏఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా రోడ్లు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు రైతు ఖాతాలో 7650 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలను కూడా మాఫీ చేయడం జరిగిందని అన్నారు. ప్రధానంగా నల్లగొండ జిల్లాలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని అన్నారు. జిల్లాలో వివిధ శంకుస్థాపన కార్యక్రమాలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రితో కలిసి వస్తానని తెలిపారు. ఇక్కడికి వచ్చిన రైతులకు నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాని, త్వరలో వ్యవసాయ మార్కెట్‌కు వ్యవసాయ గిడ్డంగులను మంజూరీ చేయిస్తానని తెలిపారు. తెలంగాణ వస్తే త్రాగునీరు, సాగునీరు, ఉద్యోగ అవకాశాలు వస్తాయని, భావించామని అందుకు అనుగుణంగా మా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చైర్మన్లు, వైస్ చైర్మన్‌లు డైరెక్టర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. పదవిని బాధ్యతగా చూసుకోవాలని, బాధ్యతగా భావించినప్పుడే ప్రజలకు సేవ చేయగలుగుతారని, మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. మార్కెట్ అభివృద్ధికి రైతు శ్రేయస్సుకు పాటుపడాలని మంత్రి కోరారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ..గృహలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటును ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని, దానిలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికి విద్యా, వైద్యం, అందాలంటే ఎర్రజెండా రాజ్యంతోనే సాధ్యం

*బీబీనగర్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*

దేశ వ్యాప్తంగా ప్రజలందరికీ విద్యా, వైద్యం అందాలన్నా, ఉపాది దొరకాలన్నా, ఉన్నోడు, లేనోడు అన్న భేదాలు పోయి సమానత్వం రావాలన్నా ఎర్రజెండా రాజ్యంతోనే సాధ్యమౌతుందని, అందుకు ప్రజలందరూ ఎర్రజెండాను ఆదరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం బీబీనగర్ పట్టణ 7వ మహాసభ టంటం వెంకటేష్ నగర్‌లో ఒవల్దాస్ హరికృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎర్రజెండా పోరాటాలతోనే దేశంలోని కార్మికుల హక్కులు చట్టాలు సాధించబడ్డాయన్నారు. వ్యవసాయ కూలీల పోరాటాలతోనే కూలీలకు కూలీ రేట్లు సాధించబడ్డాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాల ఫలితంగానే దున్నేవాడికే భూమి నినాదం పుట్టి వేలాది ఎకరాల భూములు పంచబడ్డాయన్నారు. నాడు స్వాతంత్ర్యం కోసం కూడా ముందు పిరాన ప్రజలను కదిలించి బ్రిటీష్ వాడిని తరిమికొట్టే చైతన్యం రగిలించింది ఎర్ర జెండా అన్నారు. అక్టోబర్ 15న బీబీనగర్ మండల కేంద్రంలో మండల మహాసభను నిర్వహించడం జరుగుతుందని, మహాసభను జయప్రదం చేయాలని కోరారు. మహాసభ ప్రారంభానికి ముందు కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి, బుద్ద దేవ్ భట్టాచార్య, టంటం వెంకటేశం, రామచంద్రం, శ్రీనివాస్‌లకు సంతాపాన్ని ప్రకటిస్తూ నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, ఒవల్దాస్ సతీస్‌కుమార్, బండారు శ్రీరాములు, దండెబోయిన శ్రీశైలం, చెంచల సురేందర్, మంద కిరణ్‌కుమార్, పాశం బాలయ్య, ఒవల్దాస్ శ్రావన్‌కుమార్, కొండల్ తదితరులున్నారు.



# మరోసారి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మల్లగారి శ్రీనివాస్‌గుప్తా

*బీబీనగర్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*



ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా 2024-26 రెండు సం.రాల కాలం కోసం సురేంద్రపురిలోని వాసవి సత్రంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు అగిర్ వెంకటేష్ హైద్రాబాద్, జిల్లా అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్యులు ఐక్యంగా జిల్లా అధ్యక్షునిగా బీబీనగర్‌కు చెందిన మల్లగారి శ్రీనివాస్‌గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సూచనల మేరకు ఎన్నికల పర్యవేక్షులు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా మరోసారి అధ్యక్షునిగా నియమితులైన మల్లగారి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాలది ఓటు బ్యాంకు రాజకీయాలు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*

దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిందే తప్పా ఎలాంటి అభివృద్ధి చేయలేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని తాళ్లసింగారం గ్రామంలోని బూత్ కమిటీ 29లో కమిటీ అధ్యక్షులు మట్టపల్లి యాదగిరి, సభ్యత్వ సహ ప్రముఖ్ నల్ల శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో శనివారం నాటికి 4.20 కోట్ల సభ్యత్వ నమోదును బిజెపి నమోదు చేసుకుందన్నారు. పూర్తి స్థాయిలో సభ్యత్వ నమోదు చేయించడంలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. 2014లో మోడీ ప్రధాని అయిన తర్వాత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా ముందుకు సాగుతూ 11వ స్థానంలో ఉన్న దేశం నేడు ఐదో స్థానంలోకి వచ్చామన్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రగతి సాధించి అగ్రస్థానంలోకి రావడం ఖాయమన్నారు. ప్రధాని ప్రతి పేదవాడు ఆర్థిక ప్రగతి సాధించాలన్న లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని, ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చినుకని మల్లేశం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, బత్తుల జంగయ్యగౌడ్, ఆలె చిరంజీవి, దాసోజు భిక్షమాచారి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, నల్ల అంజయ్య, దిండు భాస్కర్, కడారి ఐలయ్య, ఉప్పు ఆంజనేయులు, ఊదరి రంగయ్య, బత్తుల జనార్దన్, కడవేరు పాండు, గుండెబోయిన లింగస్వామి, నల్ల లింగస్వామి, గుండెబోయిన లింగస్వామి, నల్ల బాలయ్య, సన్నీ, సత్తయ్య తదితరులున్నారు.



# సింగిల్‌విండో డైరెక్టర్ అండాలు మృతి

*బీబీనగర్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన సింగిల్‌విండో జైనపల్లి డైరెక్టర్ కొంగల అండాలు అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి అండాలు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్‌బాబు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులుగౌడ్, డైరెక్టర్లు సంకూరి నాగరాజు, బాల్‌రెడ్డి, సత్తయ్య, జిట్టా నర్సిరెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, చింతల గణపతి, కురుమిళ్ల కృష్ణారెడ్డి, సిఈఓ శివ, సిబ్బంది తదితరులున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

*బీబీనగర్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1999-2000 సం.రానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన నాటి ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, వసుందర, సత్తిరెడ్డి, శ్రీనివాస్‌లకు జ్ఞాపికలను అందజేసిన శాలువాలతో ఘనంగా సత్కరించారు. గురువులతో పాటు నాటి చిన్ననాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరువేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరిగాడి బాలరాజుగౌడ్, చెరుకు భాస్కర్‌గౌడ్, శివశంకర్, సంజీవరెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీకాంత్, శ్రీశైలం, బాలరాజు, జెల్లి రాజు, వెంకటేశం, శ్రీకాంత్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పట్టణ గౌడసంఘం తీర్మానించింది. ఆదివారం పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కంఠ మహేశ్వర స్వామి కల్యాణం, బోనాల వేడుకలను నవంబర్ 14, 15, 16 తేదీల్లో నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని తీర్మానించారు. ఈ సమావేశంలో పట్టణ గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి తొర్పునూరి వెంకటేశంగౌడ్, ఉపాధ్యక్షులు చెవ్వగోని వెంకటేశంగౌడ్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, సమాయ కార్యదర్శులు మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, తొర్పునూరి బాబుగౌడ్, మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్యగౌడ్, కోశాధికారి ఉప్పాగుల రమేష్‌గౌడ్, ప్రచార కార్యదర్శి తొర్పునూరి మల్లేశంగౌడ్, బొగిగె బాలకృష్ణగౌడ్, తొర్పునూరి శ్రీనుగౌడ్, వర్కాల రవిగౌడ్, పాలకుర్ల స్వామి, ఒగరంటి మహేందర్‌గౌడ్, తొర్పునూరి పెద్ద మల్లేశం, మారుపాకల సైదులు, కాసుల వెంకటేశం, రాజపేట అశోక్, ఉప్పాగుల శ్రీశైలంగౌడ్, బొంగు రమేష్, ఊడుగు ఇస్తారి, ముప్పిడి కృష్ణయ్య, వర్కాల పాండు, తొర్పునూరి చంద్రయ్య తదితరులున్నారు.



# భట్టుగూడెంలో బిజెపి సభ్యత్వ నమోదు

*బీబీనగర్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*



బీబీనగర్ మండలం భట్టుగూడెం గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టారు. బూత్ అధ్యక్షులు దుంప శ్రీధర్‌రావు అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదుకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్, మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకులు మొహినొద్దిన్, దాసపోయిన శ్రీశైలం, నర్ర విజయ్, మేకల అశోక్, నర్రా చింటూకుమార్ యాదవ్ తదితరులు పాల్గొని సభ్యత్వ నమోదు చేయించారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామ పంచాయతీలు

**ఏడాది గడిచినా విడుదల కాని నిధులు**

**నెలల కొద్ది బకాయిలో ఉన్న సిబ్బంది జీతాలు**

**పేరుకుపోతున్న పారిశుద్ధ్యం...ప్రభలుతున్న వ్యాదులు..**

**పేరుకే ప్రత్యేకాధికారులు..భారమంతా కార్యదర్శులపైనే..**

**మరికొద్ది రోజుల్లో బతుకమ్మ పండుగ**

**నిధులు కోసం కార్యదర్శుల మల్లగుల్లాలు**

ప్రభాతవార్త- చెన్నారావుపేట:

పల్లెలో ప్రగతికి పట్టుకోమ్మలుగా భావించే నాటి రోజులకు భిన్నంగా నేడు గ్రామాలు నిధులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. అభివృద్ధి పనులు దేవుడెరుగు, రోజువారి కార్యక్రమాలు చేపట్టేందుకు చేతిలో చిల్లి గవ్వ లేక పంచయతీ కార్యదర్శులు మల్ల గుల్లాలు పడుతున్నారు. ప్రత్యేకాధికారులు కేవలం పేరుకు మాత్రమే తప్పా ఎలాంటి ప్రయోజనం లేదని భారమంతా తమపైనే ఉందంటూ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మండలంలో ఏ గ్రామంలోకి వెళ్లినా కనిపిస్తున్నాయని చెప్పవచ్చు. కాగా మండలంలో ఆదర్శంగా కొనసాగాల్సిన గ్రామపంచాయతీలు అప్పుల ఊబిలో సతమతమవుతున్నాయి. మొత్తం జిల్లాలో 323 గ్రామపంచాయతీలు ఉండగా చెన్నారావుపేట మండలంలో 30 గ్రామాలు కొనసాగుతున్నాయి.

### ఏడాది కాలంగా నిలిచిన నిధులు...

ప్రతి గ్రామపంచాయతీకి జనాభ ప్రతిపాదికన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తుంటాయి. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి రాష్ట్రం నెల, నెల నిధులు కేటాయిస్తుంటుంది అట్టి నిధులు మార్చి 2023తో నిలిచిపోయాయి. కాగా 15వ ఆర్థిక సంఘం ద్వారా కేంద్రం గ్రామాలకు నిధులను కేటాయిస్తుంది. అట్టి నిధులు మార్చి 2024తో చివరి సారిగా విడుదలయ్యాయి. ఇవి కాక ఇంటి పనులు నిర్మాణాల అనుమతి లైసెన్స్‌లు నల్లా పన్నుల వంటి వాటిని జనరల్ నిధుల క్రింద కేటాయిస్తుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే నిధులతో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టి సిబ్బంది వేతనాలు విద్యుత్ బిల్లులు చెల్లిస్తారు. ఇక జనరల్ ఫండ్ ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం, క్లోరినేషన్, నీటిసరఫరా, మరమ్మత్తు పనులు, దోమల మందు పిచికారి నర్సరీలు, డంపింగ్ యార్డు, స్మశానవాటికలు, పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం ఇవే కాకుండా గ్రామ సభలు, వైద్య శిబిరాల నిర్వహణ, ఉత్సవాల వంటి అనేక కార్యక్రమాలను చేయాల్సి ఉంటుంది.

### నెలల కొద్దీ నిలిచిన జీతాల చెల్లింపు...

కాగా ప్రతి నెల పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు నెలల కొద్దిగా నిలిచిపోయాయని పలువురు కార్మికులు పేర్కొంటున్నారు. ఒక్క చెన్నారావుపేట గ్రామంలోనే సిబ్బందికి 9 నెలలుగా జీతాలు రావడం లేదంటున్నారు. పనులు చేస్తున్నా వేతనాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిందంటున్నారు. పండుగలకు తాము పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు.

### ప్రబలుతున్న వ్యాదులు...

కాగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పూర్తిస్థాయిలో చేయకపోవడం మూలంగానే సీజనల్ వ్యాదులు ప్రబలుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇందుకు నిధులు లేకపోవడమే కారణమంటున్నారు. కార్యదర్శులే సొంత నిధులతో పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు.

### పేరుకే ప్రత్యేకాధికారులు.. భారమంతా కార్యదర్శులపైనే...

కాగా మండలంలో గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌ల పాలన ఫిబ్రవరి 1 2024తో ముగిసింది. దీంతో ప్రభుత్వం ప్రత్యామ్నయంగా ఫిబ్రవరి 2 నుండి గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించారు. వీరి ద్వారానే గ్రామాల్లో నిధుల ఖర్చు అభివృద్ధి పనులు వంటివి చేయాల్సి ఉంటుంది. కాగా నియమించబడిన ప్రత్యేకాధికారులు, అలా వచ్చి ఇలా వెళ్లారు తప్పా ఇప్పటి వరకు గ్రామాలకు వచ్చిన దాఖలాలు లేవంటున్నారు. దీంతో పేరుకే ప్రత్యేకాధికారులు అని, భారమంతా కార్యదర్శులపేనే పడుతుందంటున్నారు.

### మరికొద్ది రోజుల్లో బతుకమ్మ వేడుకలు...

కాగా తెలంగాణలోని అతిపెద్ద వేడుక అయిన దసరా, బతుకమ్మ పర్వదినాలు మరో పది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం గ్రామాలను సుందరంగా తీర్చిదిద్ది వీది లైట్లు ఏర్పాటు చేసి బతుకమ్మ ఆడే చోట తగిన వసతులు కల్పించాల్సి ఉంటుంది. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక ఇబ్బంది పడుతుంటే ఇక బతుకమ్మ వేడుకలను ఎలా నిర్వహించాలంటూ కార్యదర్శులు మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రభుత్వం నుండి నిధులు రాక జనరల్ ఫండ్ లేక ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందంటున్నారు.

### కొత్త పాలకవర్గం వస్తేనే భారం తగ్గుతుంది...

కాగా గ్రామపంచాయతీలకు నూతన పాలకవర్గం లేకపోవడం పెద్ద సమస్యగా మారిపోయిందని పలువురు అంటున్నారు. సర్పంచ్‌లు వస్తేనే ప్రభుత్వం నుండి నిధులు విడుదలై అభివృద్ధితో పాటు ఇతర కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవంటున్నారు. అన్ని పనులను తాము పూర్తి స్థాయిలో నిర్వహించలేక పోతున్నామని పలువురు కార్యదర్శులు వాపోతున్నారు. ఏదేమైనా ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం ఏర్పడితే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న గ్రామపంచాయతీలు తిరిగి అభివృద్ధి పథంలో కొనసాగుతాయని చెప్పవచ్చు.







# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:

మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి 10వ జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బొమ్మ సందీప్ తెలిపారు. మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న కలాస మిత్రతి, జన్ను ఇందు పదవ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపిక అయ్యారనీ ఈ క్రీడలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 21,22,23 తేదిలలో జరుగనున్నట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల ప్రదానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని రాజేందర్ సేవలు చిరస్మరణీయం..

**మంథని రాజేందర్ హఠాన్మరణం పార్టీకి తీరని లోటు...**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల బీజేపీ కార్యదర్శి మంథని రాజేందర్ హఠన్మారణం బీజేపీ పార్టీకి తీరని లోటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం రాజేందర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇటీవల పార్టీ సభ్యత్వ సేకరణ జరుపుతున్న క్రమంలో గుండెపోటుకు గురై చనిపోయిన రాజేందర్ కుటుంబాన్ని పరమార్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేందర్ జాతీయ భావ జాలంతో బీజేపీలో చేరి తన కుటుంబాన్ని పోషించుకుంటూ ఇటు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశాడన్నారు. రాజేందర్ మరణం వల్ల ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన ఆ కుటుంబానికి బీజేపీ పార్టీ బాసటగా నిలుస్తుందన్నారు. చిరు ప్రాయంలో ఉన్న రాజేందర్ పిల్లలను చూసి చలించిపోయిన ఆయన వారికి అవసరమైన విధంగా అండగా ఉంటానన్నారు. రాజేందర్ కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడిన బండి సంజయ్ వారికి మనోధైర్యాన్ని అందించారు.

## వన్నాలను పరామర్శించిన
# కేంద్ర మంత్రి జార్జ్ కురియన్



ప్రభాతవార్త- బాలసముద్రం:

వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములును ఫిషరీస్, పశుసంవర్ధక, పాడి పారిశ్రమ, మైనార్టీ శాఖల కేంద్ర మంత్రి జార్జ్‌కురియన్ ఆదివారం పరామర్శించారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వరంగల్ పర్యటించిన జార్జ్ కురియన్ హన్మకొండ- అడ్వకేట్స్ కాలనీలోని వన్నాల శ్రీరాములు స్వగృహాన్ని సందర్శించారు. వన్నాల శ్రీరాములుకు ఇటీవల అత్యాధునిక మోకాళ్ల కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది. కాగా ఆయన ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు తనయుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ క్రియాశీలక రాజకీయాల్లో పూర్తి సమయం కేటాయిస్తూ రాజకీయ వారసుడుగా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. డాక్టర్ వన్నాల వెంకటరమణ వరంగల్ జిల్లా బిజెపి కోశాధికారిగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా పదవులను నిర్వర్తిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్ తూర్పు బిజెపి టికెట్ ఆశించారు. మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు జనసంఘ్ పార్టీ నుండి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. విద్యార్థి దశ నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్)లో చురుకుగా పాల్గొన్నారు. గతంలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయ్ కూడా వన్నాల శ్రీరాములు స్వగృహాన్ని సందర్శించారు. ఇదిలా ఉండగా జార్జ్ కురియన్ కేరళ రాష్ట్రానికి చెందిన రాజకీయ వేత్త. న్యాయవాది, ఇతను ప్రధానమంత్రి నరేంద్రమోడి మూడవ మంత్రి వర్గలో ఫిషరీస్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మైనార్టీ శాఖల మంత్రిగా పనిచేస్తున్నారు. ఇతను భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం నుండి బిజెపిలో చేరిన దీర్ఘకాల సభ్యుడు ఇతను భారత సుప్రీం కోర్టులో న్యాయవాది. హన్మకొండ అడ్వకేట్స్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు స్వగృహానికి కేంద్రమంత్రి జార్‌కురియన్ చేరుకోగానే డాక్టర్ వన్నాల వెంకటరమణ బ్యాంబూ ప్లాంట్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఆయన వెంట హన్మకొండ మాజీ శాసన సభ్యులు మార్తినేని ధర్మారావు. బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు శ్రీమతి రావుపద్మ, అమరేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములును పరామర్శించిన అనంతరం కేంద్రమంత్రి జార్జ్ యురియన్‌ను శాలువాతో సన్మానం చేశారు.

## నన్నపునేని నరేందర్‌కు మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోదరుడు నన్నపునేని రవికుమార్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.



విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డితో పాలు పలువురు కార్పొరేటర్లు, భారత్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ జూలూరి గంగాధర్, దుర్గేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త రవ్వ సతీష్, ముఖ్యనాయకలు ప్రముఖులు ఆయనను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.



# రేషనలైజేషన్ జీవో నిబంధనలను మార్చాలి

**- టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్**

*జనగామ టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*



అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల పనిసర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేస్తూ హేతుబద్ధీకరణ జీవో 25నిబంధనలను మార్చాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. జనగామ జిల్లాకేంద్రంలో జిల్లా కార్యాలయం ఉమాపతి భవన్‌లో ఆదివారం జిల్లా కమిటీ సమావేశంను జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో ప్రతీ తరగతికి ఒక గది, ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలలు అభివృద్ధి పరిచి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించాల్సి ఉండగా అశాస్త్రీయమైన ఆర్‌సీ 1267 ద్వారా జీవో 25ని అమలు చేయాలని పాఠశాల విద్యాసంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని తెలంగాణ ప్రొగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో 11నుంచి 60మంది విద్యార్థులకు ఇద్దరు, 90వరకు ముగ్గరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైనదని అన్నారు. ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాల విద్యాశాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయకుండా కొత్తరాగం ఎత్తి జీవో 25అమలు చేయాలనడం ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పడిపోతాయని ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర, ఆఫీస్ పనుల నుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఒకవైపు పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని గగ్గోలు పెట్టే ప్రభుత్వం మరో వైపు పాఠశాలల్లో పనిచేయాల్సిన ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో అక్రమ డిప్యూటేషన్ల మీద పనిచేస్తున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పదమన్నారు. అక్రమ డిప్యూటేషన్ల మీద పనిచేసే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్.రాజు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడాన్ని బట్టి నియామకాలు ఇప్పట్లో చేసే ఉద్దేశం లేదా అనే అనుమానం వ్యక్తంచేశారు. డీఎస్సీ నియామకాలు వెంటనే చేపట్టాలని బదిలీ అయి రిలీవ్‌కాని ఎస్‌జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి మాట్లాడుతూ ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న మెడికల్ రియంబర్స్‌మెంట్ జిల్లా ప్రావిడెంట్ ఫండ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవు బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డీఎలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వై.వజ్రయ్య, సిహెచ్.సత్యనారాయణరెడ్డి, యు.శ్రీహరి, కె.శ్రీరామ్, బానోతు వెంకన్న, కె.సునంద, దూడల రమేష్, యం.ప్రభాకర్ పాల్గొన్నారు.

## పేదవిద్యార్థులకు అందనిద్రాక్షలా ప్రభుత్వ విద్య

*జనగామ టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*




పేద వద్యార్థులకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్షలా అవుతుందని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి బానోతు ధర్మభిక్షం అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ధర్మభిక్షం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా అక్రమార్కులతో కుమ్మక్కవుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన దుస్తుల విషయంలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. అదేవిధంగా అక్రమ డిప్యూటేషన్ల విషయంలో జరిగిన విచారణ పై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు అనేకం ఉన్నాయని, వాటి పరిష్కారంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టాయిలెట్స్ లేవని, వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో గ్రామస్థాయిలో ఓట్లకోసం సీట్లకోసం పాటుపడతారు కానీ పాఠశాలల్లో కనీస అవసరాలు తీర్చడంలో వాళ్ల ఎమ్మెల్యే ఎంపీ నిధులు కేటాయించి సమస్య పరిష్కారం ఎందుకు చూపరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఎంపీలు విద్యారంగంపట్ల ఏమైనా చిత్తశుద్ధి ఉంటే నిధులు కేటాయించి సమస్యల పరిష్కారంకోసం చర్యలు చేపట్టాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో జిల్లా కార్యాలయాలు ముట్టడితోపాటు ఎమ్మెల్యే, ఎంపీల ఇండ్ల ముట్టడి కార్యక్రమం చేయడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ అక్రమాలపై పోలీసుల ఆరా

*రఘునాథపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

గత రెండురోజులుగా పత్రికల్లో పీఏసీఎస్ కంచనపల్లిలో జరిగిన అక్రమాలు, వరుస సస్పెన్షన్లపై వార్తాపత్రికల్లో కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఆదివారం వెస్ట్ జోన్ డీసీపీ, రూరల్ సీఐ ఇద్దరు జనగామ జిల్లా సహకార సంస్థ అధికారి రాజేందర్‌రెడ్డితో ఫోన్‌లైన్‌లో మాట్లాడుతూ పీఏసీస్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అవినీతికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే ఆధారాలతో సహా ఫిర్యాదుగను అందిస్తే తప్పకుండా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు డీసీవోతో చెప్పడం జరిగినట్లు సమాచారం.

## గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో ఆర్యవైశ్యుల నిరసన

*జనగామ టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*



జనగామ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీల తోనిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పుచేస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ఆదివారం జనగామ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని పట్టణ ఆర్యవైశ్యసంఘం ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు సేవలను గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు అని నామకరణం చేస్తే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం సురవరం ప్రతాప్‌రెడ్డి పేరుపెట్టాలని అమరజీవి పేరు మార్చడం సమంజసం కాదని ప్రతాప్‌రెడ్డి పేరును వేరే ఇంకో కొత్త పథకానికి పెట్టాలి కానీ ఉన్న పేరు మార్చి పెట్టడం సమంజసం కాదని, ఇలా పెట్టడం ఆర్యవైశ్యులను కించపర్చడమేనని, వెంటనే క్యాబినెట్ ఆమోదాన్ని ఉపసంహరించుకొని పొట్టిశ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి ఉంచాలని లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్, జనగామ జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్రగుప్తా, మహాసభ ప్రధాన కార్యదర్శి జైనరమేష్, నాయకులు లగిశెట్టి వీరలింగం, గొడిశాల శివరామకృష్ణ, గట్టు శ్రీను, ఐత శ్రీనివాసులు, గందె వేణు, కందుకూరి శ్రీనివాస్, అల్లాడి మహేశ్వర్, బెల్దే శ్రీధర్, గౌరిశెట్టి బాలలింగం, ఎర్రం ప్రసాద్, కాసం విజయ్‌కుమార్, నాళ్ల మధు, కందుకూరి కైలాస్, కొడితాల చంద్రమోహన్, బెల్దె అంజయ్య, లగిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కా రామయ్య ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం

*పాలకుర్తి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రం మల్లంపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ జిలకర శ్రీనివాస్ ఇటీవల మరణించగా ఆయన కుటుంబానికి 25కేజీల బియ్యంను డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ తరపున గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య అందించగా బాదిత కుటుంబానికి కవి, రచయిత డాక్టర్ జిలకర వెంకన్న అందచేశారు. కార్యక్రమంలో జిలకర కృష్ణాకర్, సంఘ సేవకులు ఎల్లబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను పరామర్శించిన ఝాన్సీరెడ్డి

*రాయపర్తి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*



రాయపర్తి మండలం ఊకల్ గ్రామం బాలాజీ తండా గ్రామంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ తండ్రి బానోతు కేవుల నాయక్ అనారోగ్యంతో మరణించగా ఆదివారం పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి కేవుల నాయక్‌చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పి ంచారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలపార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు బానోతు హనుమా, మండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నూతన మండల కమిటీ ఎన్నిక

*తరిగొప్పుల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*




మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం గౌరవ అధ్యక్షులు బానోతు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో వర్కింగ్, అక్రిడేటీవ్ జర్నలిస్టులు 11మంది ఉండగా అందులో 8మంది వర్కింగ్ జర్నలిస్టులు బరిలో ఉన్న వారికి మద్దతు తెలిపారు. మెజార్టీ సభ్యుల మద్దతు మేరకు ప్రెస్‌క్లబ్ కమిటీ నూతన మండల అధ్యక్షుడుగా బైరి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా సొంటెక్క కుమార్, ఉపాధ్యక్షుడుగా తాటి శ్రీనివాస్, కోశాధికారిగా మూల మహేష్, సలహాదారుడుగా మడికొండ తిరుమలేష్, సహాయ కార్యదర్శిగా నాగపురి కిషన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలం..!

**యాప్ రిపోర్టులకే పరిమితమైన**

**పంచాయతీకార్యదర్శి ఉద్యోగం..!!**

*రఘునాథపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

ప్రస్తుత గ్రామపంచాయతీలలో ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతీరోజు గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ ఎంతసేపు వివిధ రకాలైన మొబైల్ యాప్‌లు, అధికారుల అడిగే వివిధ రకాల రిపోర్టులకు సమాధానాలను చ్చేసరికి రోజంతా గడుస్తుంది. ఏదైన సమస్యతో గ్రామపంచాయతీకి వెళ్లినప్పుడు ఎప్పుడుచూసినా మొబైల్‌లో తలమునకలై ఏదో ఒక యాప్ లేదా ఏదో రిపోర్టు తయారుచేస్తూ పంపిస్తూ చాలా బిజీగా కనపడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే అధికారులు చాలా తొందరగా పంపించమని రిపోర్టులు అడుగుతున్నారని చెబుతున్నారు. మండలస్థాయిలో అధికారులు, జిల్లాస్థాయిలో అధికారులు అంటూ బేదం లేకుండా ఎప్పటికప్పుడు వారు అడిగే రిపోర్టులను అందించేసరికి రోజు మొత్తం గడుస్తుందని, చిన్న పనికోసం గ్రామపంచాయతీకి వెళ్లినా గ్రామ కార్యదర్శి అందుబాటులో ఉన్నప్పటికీ ఏదో ఒక పనిలో పూర్తిగా నిమగ్నమై ఉండడం కనబడుతుంది. ప్రజలకు సేవ అందించే విలువైన కాలాన్ని యాప్‌ల పేరుతోరిపోర్టుల పేరుతో వృధా పరుస్తున్నారు. ఎంతసేపు యాప్‌లో అధికారులు పంపించే రిపోర్టులకు సమాధానాలతోనే రోజుమొత్తం గడిపేస్తు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యాప్‌లను రిపోర్టుల ఒత్తిడి తగ్గించి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు తగిన సమయాన్ని ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# దారిమళ్ళుతున్న 'పేదోడి' బియ్యం

**-ఆంధ్రాసరిహద్దు ప్రాంతాలే కేంద్రంగా యధాతదంగా కొనుగోళ్ళు**

**-'రూపు'మారి మార్కెట్‌లో తిరిగి ప్రత్యక్షం**



మధిర సబ్‌డివిజన్ పరిధిలోని బోనకల్, మధిర,ఎర్రుపాలెం మండలాలకు చెందిన రేషన్‌దుకాణాల నుండి ప్రతి నెల పేదవర్గాలకు అందచేస్తున్న బియ్యంలో సుమారు 80శాతంకు పైగానే ప్రజలు తీసుకువెళ్తున్నా వీటిని మరోవిధంగా అమ్ముకుంటున్నారన్నది యదార్ధం. అయితే కొంతమంది డీలర్లు కూడా ఈవ్యవహారాన్ని చక్కదిద్దుకుంటూ తమకున్న రాజకీయ,ఆర్థిక ప్రాభల్యాన్ని ఉపయోగించుకుని నిర్దోషులుగా బయటపడుతున్నారు. అభిభాజ్య అంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో కూడా కృష్ణాజిల్లా కేంద్రంగా సరిహద్దుప్రాంతాలకు చెందిన పలువురు వ్యాపారులు కేవలం బోనకల్, మధిర,ఎర్రుపాలెం మండలాలల్లో రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేసుకునే పరిస్థితి ఉంది. దీనిని యదాతథంగానే ప్రస్తుతం రాష్ట్రం విడిపోయినప్పటికీ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేకపోగా, ఇది మరింతవిస్తృతంగా కొనసాగుతున్నదన్న ఆరోపనలకు బలం చేకూర్చేవిధంగా ఇటీవలి ఆంధ్రప్రాంతంలో రెవెన్యూశాఖ, విజిలెన్స్ శాఖలు దాడుల సందర్భంగా పట్టుకున్న తెలంగాణ పిడిఎస్ బియ్యమే సాక్ష్యంగా చెప్పవచ్చు.

**బినామీ డీలర్ల కనుసన్నల్లో 'గుట్టు'గా సాగుతున్న వైనం :**

మధిర సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న రేషన్‌దుకాణాల్లో సింహాభాగం బినామీల చేతుల్లోనే కొనసాగుతున్నాయన్న వాదనలున్నాయి. ఈవిషయం సివిల్‌సప్లైవిభాగంతో పాటు జగమంతా తెలిసిందే. వీరిలో కొంతమందికి ఉన్న పలుకుబడితో మంత్రాంగాన్ని అమలుచేస్తూ అధికారయంత్రాంగాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారన్న ఆరోపనలు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామాలనుండి సేకరిస్తున్న బియ్యం అర్ధరాత్రిళ్ళు నిశిరాత్రిల్లో గుట్టుచప్పుడుకాకుండా బియ్యాన్ని తరలించేందుకు ప్రత్యేకమైన వ్యవస్థే కొనసాగుతున్నదంటే అతిశయోక్తికాదేమో. మధిర నియోజకవర్గానికి సరిహద్దుగా ఉన్న ఆంధ్రప్రాంతానికి చెందిన కరుడుగట్టిన వ్యక్తి ఈతతంగాన్ని నెరుపుతున్నాడన్న విషయం తెలిసినా చట్టపరిధిలో తనిఖీలను చేపట్టలేని పరిస్థితి నెలకొన్నదన్న కారణాన్ని పర్యవేక్షణయంత్రాంగం వెల్లడిస్తుండడం ఈవ్యవహారంలో డొల్లతనానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**ప్రజాపంపిణీ వ్యవస్థలో లోపాలు లేకుండా ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలన్నీ బుట్టదాఖలు చేస్తూ రేషన్‌షాపుల ద్వారా విక్రయాలు చేపడుతున్న పేదోని బియ్యం అక్రమార్కుల వ్యూహాలతో అడ్డదారుల గుండా సరిహద్దులు దాటుతోంది. రేషన్‌దుకాణాల ద్వారా లబ్ధిదారులకు చేరుతున్న బియ్యాన్ని చిరువర్తకులు,వ్యాపారులు కొనుగోలుచేసి చిన్నమొత్తాలుగా ఉన్న సరుకును వారినుండి సబ్‌డివిజన్‌లోని రేషన్‌బియ్యాన్ని గతంలో కంటే మరింత ఉధృతంగా కృష్ణాజిల్లా కు చెందిన మరో బడా వ్యాపారి కొనుగోలు చేసుకుని వెళ్తున్న ఈవ్యవహారంలో అంతుచిక్కని విధంగా అన్నివర్గాలకు సంబంధాలు ఉన్నాయని వెల్లడవుతున్నది.**

మధిర, ప్రభాతవార్త

**రూపుమారుతున్న బియ్యం :**

లబ్ధిదారుల నుండి ప్రత్యేకించి కాలనీలు, పేదవర్గాల వారు, పట్టణాల్లో ఉన్న మధ్యతరగతి వారి నుండి ఈబియ్యాన్ని సేకరిస్తున్న చిరువ్యాపారులు వీటిని తమకు అనువుగా, అందుబాటులో ఉన్న నాన్‌ట్రేడింగ్ మిల్లులకు, పరపతి ఉన్న ట్రేడింగ్ మిల్లుకు బహిరంగంగానే తరలిస్తున్నారు. ప్రధానంగా ఈబియ్యాన్ని నాన్‌ట్రేడింగ్ మిల్లుల్లో పెద్దనూక, సన్నబీరనూక,తౌడులుగా మార్పు చేస్తున్నారు. మరికొంత బియ్యాన్ని పాలిష్‌రూపంలో సన్నరకాలుగా మార్చి క్వాలిటీ బియ్యంగా మార్చి మిల్లర్లు సొమ్ముచేసుకుంటున్నారు. నూకకు, తౌడుకు మార్కెట్‌లో అధికధరలు పలుకుతుండడం, ప్రత్యేకించి వీటిని ఎగుమతి చేసుకునేందుకు వీలుండడంతో వ్యాపారులు తమ అక్రమ దందాను కొనసాగిస్తూ లక్షల్లో కూడబెట్టుకుంటున్నారు. ప్రభుత్వం కోట్లను ఖర్చుచేసి ఇస్తున్న బియ్యం దళారులు, వ్యాపారులు కోట్లు సంపాదించుకునేందుకు ఉపయోగపడుతున్నా యనడంలో సందేహంలేదు ప్రభుత్వం నిరుపేదలకు కడుపునిండా తిండిని అందించాలనే ఉన్నత లక్ష్యంతో అమలుచేస్తున్న రేషన్‌బియ్యం పంపిణీ ఆశయంను తూట్లు పొడిచే విధంగా కొనసాగుతున్న ఈదందాపై అధికార యంత్రాంగం దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# శ్రీ చైతన్య విద్యా సంస్థల చేయూత

**విద్యాబోధనే కాదు విపత్కర పరిస్థితులలో కూడా శ్రీ చైతన్య విద్యా సంస్థలు స్పందించడం సంతోషదాయకం - డా.తుమ్మల యుగంధర్**

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

స్థానిక మమత హాస్పిటల్ రోడ్డు నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ గ్రౌండ్స్‌లో వరద బాధితుల సహాయార్థం ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజకీయవేత్త, వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త తుమ్మల యుగంధర్ ఖమ్మం జిల్లా డిసిసి ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. బోధనకే పరిమితం కాకుండా ఇలాంటి విపత్కర పరిస్థితులలో కూడా శ్రీ చైతన్య విద్యా సంస్థలు ముందుకు రావడం అందరికి ఆదర్శనీయం అని యుగంధర్ పేర్కొన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో సంభవించిన వరదలు కారణంగా నష్టపోయిన అధ్యాపకుల, విద్యార్థుల కుటుంబాలకు ఇలా సహాయం చేయటం హర్షనీయం అని పువ్వాల దుర్గాప్రసాద్ అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్న సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడికి శ్రీ చైతన్య ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈరోజు వరదలు కారణంగా నష్టపోయిన దాదాపు70 మంది అధ్యాపకులు, 300 మంది విద్యార్థుల కుటుంబాలకు సుమారు 10లక్షల రూపాయల ఆర్థిక సహాయం, పుస్తకాల వితరణ కార్యక్రమాన్ని ఖమ్మం శ్రీ చైతన్య విద్యా సంస్థలు చేపట్టిందని వ్యక్తం చేశారు. త్వరలో ముఖ్యమంత్రి సహాయనిధికి 25లక్షల రూపాయల చెక్కును శ్రీ చైతన్య విద్యాసంస్థల తరుపున వరద బాధితుల సహాయార్థం జౌళి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ద్వారా అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆళ్ల నీరిష అంజిరెడ్డి, నిర్మల్ హృదయ్ విద్యాసంస్థల చైర్మన్ సాంబశివారెడ్డి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ముస్లీం మైనార్టీ సంఘం అధ్యక్షుడు హెస్సెన్, శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, మల్లెంపాటి సాయిగీతిక, ఎజియం చేతన్ మాధుర్, కళాశాల పాఠశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి: ఐటీడీఏ పీఓ

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:**



సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10:30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## పీహెచ్‌సీలో సిబ్బంది నియామకం

**వార్త ప్రభావం**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం పీహెచ్‌సీలో సిబ్బంది లేక రోగులు పలు ఇబ్బందులు పడుతున్న దృశ్య ప్రభాతవార్తలో ఈనెల 9వ తేదీన " ల్యాబ్ టెక్నీషియన్ ఖాళీ... ఫార్మసిస్ట్ ఖాళీ " అనే శీర్షికన ప్రభాతవార్తలో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దుమ్ముగూడెం పీహెచ్‌సీలో డిప్యుటేషన్‌పై ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్ నియమించారు. ల్యాబ్ టెక్నీషియన్‌ను కూడా నియమించగా ఇంతవరకు ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టలేదు. దుమ్ముగూడెం మండలంలోని 24 గంటలు ఆసుపత్రి అయిన దుమ్ముగూడెం పీహెచ్‌సీలో గత రెండు నెలల క్రితం జరిగిన ఉద్యోగస్తుల సాధరణ బదిలీలో ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఇద్దరు స్టాఫ్ నర్సులు బదిలీలపై వెళ్లడంతో ఖాళీ అయిన ఆ పోస్టులలో ఎవరిని నియమించకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాగా వార్త పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు డిప్యుటేషన్‌పై సిబ్బందిని నియమించారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు మెరుగయ్యాయి. కాగా ఆసుపత్రికి వచ్చే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్ టెక్నీషియన్‌ను అధికారులు నియమించిన ఇంతవరకు జాయిన్ అవ్వకపోవడంతో రక్తపరీక్షలు చేయించుకునే రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ల్యాబ్ టెక్నీషియన్ కూడా త్వరితగతిన నియమించి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రోగులు విజ్ఞప్తి చేశారు.

## అభాగ్యులకు అండగా నిలబడిన బంజర గ్రామవాసులు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ బత్తుల నగర్ గ్రామంలో శనివారం షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం కావడంతో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబం సోడే వెంకటేష్ భార్య గోపమ్మ పిల్లలు అక్షిత్ అంకిత్‌లు నిస్సాయ స్థితిలో కట్టుబట్టలతో రోడ్డున పడటంతో ఆ గిరిజన కుటుంబానికి అండగా నిలబడటం కోసం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన గ్రామవాసులు ఆదివారం బియ్యం, నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి, బట్టలు, దుప్పట్లు, కొంత నగదును అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, సారెడ్డి దామోదర్ రెడ్డి, సోము ఆదిరెడ్డి, జక్కిరెడ్డి, మల్లారెడ్డి, బెజ్జం వెంకటరామిరెడ్డి, గాది నర్సి రెడ్డి, గోవిందు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వేగంగా సాగుతున్న లింగగిరి డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు

**-ఎమ్మెల్యే దొంతి ప్రత్యేక చొరవ**

**-రోడ్డు విస్తరణతో ప్రయాణికుల సంతోషం**

ప్రభాతవార్త-చెన్నారావుపేట



ఇటీవల వరకు గుంతలమయంతో అధ్వానంగా ఉన్న లింగగిరి రోడ్డుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషితో విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మండలంలోని జల్లి బస్టాండు నుండి శంకరంతండా, లింగగిరి క్రాస్‌రోడ్డు వరకు ఐదు కిలో మీటర్ల రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించేందుకు ప్రభుత్వం రోడ్డు భవన నిర్మాణ శాఖ ద్వారా రూ.7 కోట్లు మంజూరి చేసింది. అట్టి పనులు గత కొద్ది రోజుల నుండి చురుకుగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే జంగల్ కటింగ్ పూర్తయి కంకర పోసి, చదును చేసే పనులు కొనసాగుతున్నాయి. రోజు మాదిరిగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్మాణ పనులు చేపడుతున్నారు. లింగగిరి గ్రామంలో పూర్తిగా సీసీ రోడ్డు నిర్మించి మిగతా బీటీ రోడ్డును వేయనున్నారు. మరికొద్ది రోజుల్లోనే బీటీ రోడ్డు పనులు చేపట్టి నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు.

**-ఈమార్గంలో ప్రయాణికుల సంతోషం...:** కాగా గత కొంత కాలంగా ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు పడ్డ ఈ మార్గంలోని ప్రజలు డబుల్ రోడ్డు పనులు కొనసాగుతుండటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలోనే జల్లి, శంకరంతండా, బాపూనగర్, కందిగడ్డ, తోపనగడ్డ, లింగగిరి తదితర గ్రామాల వాసులు వచ్చి వెళుతుంటారు. అంతేగా గతంలో ఆర్టీసీ బస్సు సైతం నర్సంపేట నుండి లింగగిరి మీదుగా నెక్కొండకు వెళ్లి వచ్చేది. ఎట్టకేలకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా అవుతుండటంతో ఆ ప్రాంతాల్లోని ప్రజలు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి మూలంగానే రోడ్డు మంజూరి అయిందని ఇందుకు తాము ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాగా ప్రస్తుతం ఈ మార్గంలో ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని తిరిగి పునరుద్దరించాలని పలువురు కోరుతున్నారు.




## నేడు మండలంలో ఎమ్మెల్యే దొంతి పర్యటన

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేడు చెన్నారావుపేట మండలంలో పర్యటించడం జరుగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ తెలిపారు. ముందుగా ఉదయం 10.30 గంటలకు మండలంలోని కోనాపురం గ్రామంలో పల్లె దవఖాన అనంతరం అమీనాబాద్ గ్రామంలో మోడల్ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, పాపయ్యపేటలో పల్లెదవఖాన భవనాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. చివరగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

## వార్త కథనంతో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం

**-గ్రామపంచాయతీ స్థలానికి హద్దులు ఏర్పాటు**

**-ప్రభాతవార్తను అభినందించిన గ్రామస్తులు**

నల్లబెల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు ప్రభాతవార్తకు వివరాలు తెలియజేయడంతో ఆదివారం భూకబ్జాదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని వార్త పత్రికలో ప్రచురితమైంది. దీంతో సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం వార్త కథనానికి స్పందించి వెంటనే లెంకాలపల్లి గ్రామానికి చేరుకొని జేసీబీ సహాయంతో మొక్కలను తొలగించి గ్రామస్తుల సహకారంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ గ్రామపంచాయతీ భూమికి సిబ్బంది హద్దులు ఏర్పాటు చేశారు. వార్త కథనంతో స్పందించిన డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్‌తో పాటు స్థానిక ఎంపిడివో నర్సింహమూర్తి, ఎంపివో రవిలు లెంకాలపల్లికి చెందిన పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే గ్రామస్తుల సహకారంతో గ్రామపంచాయతీకి హద్దులు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వార్త కథనానికి సమస్య పరిష్కారం కావడాన్ని గమనించిన గ్రామస్తులు ప్రభాతవార్తను అభినందించారు.

## నర్సంపేట డివిజన్ వెలమ సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌రావు

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



నర్సంపేట డివిజన్ వెలమ పురుష పరపతి సంఘం అధ్యక్షుడిగా నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన బచ్చు వెంకటేశ్వర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు నడిపల్లి రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం ఆ సంఘం మూడవ వార్షికోత్సవం సందర్భంగా గత సంవత్సర ప్రగతి నివేదికను వివరించి చర్చించడం జరిగిందని అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా బచ్చు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా తక్కళ్లపల్లి సంపత్‌రావు, ఉపాధ్యక్షులుగా అర్సనపల్లి విద్యాసాగర్‌రావు, కోశాధికారిగా తక్కళ్లపల్లి ప్రవీణ్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుమారు వంద మంది పాల్గొన్నట్లు రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ వెలమ పురుష పరపతి సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయడంతో పాటు ప్రతి సభ్యునికి అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని తన ఎంపికకు సహకరించిన ప్రతి సభ్యునికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఈనెల 23న జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయండి

**-తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం**

**రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్**

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడాన్ని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని భవననిర్మాణ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశం పోతరాజు కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగుల రమేష్ మాట్లాడుతూ 1996 చట్టం ప్రకారం 2009 నుంచి తెలుగు రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా అందిస్తున్నారని నేడు సంక్షేమ పథకాలను కార్మికులకు అందించకుండా కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి చేతులు దులుపుకుందామని రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు అధికారులు చూస్తున్నారని మండిపడ్డారు. గత 15 సంవత్సరాలుగా సంక్షేమ వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికుల సంక్షేమ పథకాలు అందించి నేడు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఎందుకు అప్పచెప్పుతున్నారో కార్మికులకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నేడు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కార్మిక సంక్షేమ భవన్ ముందు జరిగే మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి టెండర్ విధానాన్ని రద్దు చేసేదాకా ఆందోళన కొనసాగించాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బుర్రి ఆంజనేయులు, మోటూరి జీవన్, రాడ్ బెండింగ్ యూనియన్ డివిజన్ నాయకులు రాజశేఖర్, బాలే రవి, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేట హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ఎక్కడ పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో 1997-98 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన 110మంది విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా చదువులు చెప్పిన గురువులు సమ్మిరెడ్డి, సుజాత, శ్రీధర్, శ్యామ్, ప్రకాష్‌లను శాలువాలతో మెమొంటో లతో ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాలు తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదువు నేర్చుకున్న తరగతి గదులను ఒక్క సారి తిరిగి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. వివిధ స్థాయిలో స్థిరపడ్డారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నల్లబెల్లి సుధాకర్, నల్లగొండ దామోదర్, కొలిపాక భాస్కర్, కొండ్ల అశోక్, జాఫర్, నాంపెల్లి రాజేందర్, కామ వేణు, దూలం హరికృష్ణ, రమేష్, దండు రాజు, కొలిపాక నర్మద, తోటకూరి లావణ్య, సునీత, లలిత పాల్గొన్నారు.

## నర్సంపేట బిడ్డకు ప్రధానిని కలిసే అరుదైన అవకాశం

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ప్రముఖ వ్యాపారవేత్త పిన్నా రామనాదం రెండవ కుమారుడు పిన్నా భాస్కర్ అమెరికాలో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా సుస్వాగతం(మీట్అండ్‌గ్రీట్) పలికే సభ్యులలో మన తెలంగాణ నర్సంపేట బిడ్డ పిన్న భాస్కర్‌కి ప్రధాని రెండవ సారి కలిసే అవకాశం రావడం ఒక అదృష్టమని జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్ అన్నారు.

## ముదిరాజ్‌లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సముచిత స్థానం ఇవ్వాలి

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లకు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సముచిత స్థానం ఇవ్వాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ షామీర్పేటలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముదిరాజ్, అంబర్పేటలో శంకర్ ముదిరాజ్‌లను కలిసి పెద్దమ్మతల్లి చిత్రపటాన్ని బహూకరించి ఆ పెద్దమతల్లి ఆశీస్సులు జాతి బిడ్డలపై ఉండాలని వేడుకున్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ముదిరాజ్ సంఘాలతో ఐక్య కార్యచరణ చేయాలని అన్నారు. స్థానిక సంస్థలకు ముందే బీసీ కులఘణన చేసేందుకు ఆయా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. మేమెంతో మాకు అంత అనే నినాదం కోసం ఐక్య ఉద్యమాలు చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, నీరటి రాజు, పెండ్యాల కృష్ణ, దుండి అశోక్, తోట రమేష్, సురేష్, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకను విజయవంతం చేయాలి ఆ ఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి కౌడగాని రాజీరు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆవిర్భావ వేడుకలు ఈ నెల 27న సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరుగుతాయన్నారు. ఇందుకోసం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరామ్ వస్తున్నారన్నారు. తెలంగాణ వాదులు ఉద్యమకారులు, మేధావులు, యువకులు, మేధావులు, అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

# ఇంపాక్ట్ లాంటి సంస్థ సమాజానికి ఎంతో అవసరం

**-భూపాలపల్లి ఎస్పై దాసరి సుధాకర్**

**-ముగిసిన ఇంపాక్ట్ శిక్షణ తరగతులు**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

నేటి ప్రస్తుత పరిస్థితులలో సమాజానికి ఇంపాక్ట్ ఫౌండేషన్ లాంటి సంస్థ ఎంతో అవసరమని భూపాలపల్లి ఎస్పై సుధాకర్ అన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఏరియా ఇంచార్జ్, టిడిడబ్ల్యూఎస్-178 బ్యాచ్ ఇంచార్జ్ పెద్ది పృథ్వి నేతృత్వంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ రెండు రోజులపాటు జరిగిన ఉచిత వ్యక్తిత్వ వికాస తరగతులకు ఆదివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. భూపాలపల్లి ఏరియాలో ఇంపాక్ట్ ఫౌండేషన్ కార్యకలాపాలు విస్తరించడం సంతోషకరమని అన్నారు. తమవంతు బాధ్యతగా అవసరమున్న ప్రతిసారి ఇంపాక్ట్ సేవలు తీసుకుంటామని అన్నారు. తను ఎస్ఐ ప్రిపరేషన్‌లో ఉన్నప్పుడు ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత అయిన గంప నాగేశ్వర్‌రావు గారి మోటివేషనల్ వీడియోలు తనను ఎంతో ప్రభావితం చేశాయని తెలిపారు. ఈ రోజుల్లో చాలామంది నైపుణ్యాలు లేక వెనుకబడి పోతున్నారని, ఇంపాక్ట్ ఫౌండేషన్ ఉచితంగా తమ సేవలు అందిస్తున్నదున సమాజంలో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అనంతరం ఇంపాక్ట్ ఫౌండేషన్ భూపాలపల్లి ఏరియా ఇంచార్జ్ పెద్ది పృథ్వి మాట్లాడుతూ 25 రోజుల ఆన్లైన్ (జూమ్) క్లాస్ అనంతరం రెండు రోజులపాటు ఆఫ్‌లైన్ సెషన్ బ్యాచ్ కోఆర్డినేటర్ జయంత్ సహకారంతో దిగ్విజయంగా పూర్తి చేయగలిగామని, ముఖ్యఅతిథి చేతుల మీదుగా ట్రైనర్స్ అందరికి సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అప్పనగిరి వెంకట్రావు, నేషనల్ డైరెక్టర్లు సునీల్ కుమార్ గాజుల, చెల్మోజు శ్రీనివాస్, రీజియన్ ఇంచార్జి కూతాడి తిరుపతి, ట్రైనర్లు మహమ్మద్ రాజ్ మహమ్మద్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## విద్యుత్ మరమ్మతులు చేస్తున్న విద్యుత్ ఉద్యోగులపై తేనెటీగల దాడి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త



విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్న విద్యుత్ ఉద్యోగులపై తేనెటీగలు దాడి చేసిన ఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఏఈ ఆదేశాల మేరకు 33 కె.వి లైన్ నందిగామ సరఫరా లైన్ మరమ్మత్తులు చేయడానికి లైన్‌మెన్‌మెరుగు మహేష్ తుల అనిల్ ముగ్గురు కలిసి ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ సమీపంలో నందిగామకు సరఫరా అయ్యే 33 కెవి లైన్‌పై చెట్లు తొలగిస్తున్న క్రమంలో ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయడంతో సోమిశెట్టి తిరుపతి మెరుగు మహేష్ తుల అనిల్ గాయాలతో హుటాహుటిన విద్యుత్ శాఖ వాహనంలో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరారు. గాయపడ్డ వారిని ఐసీయూలో ఉంచి చికిత్స అందజేస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈ ఘటనలో లైన్‌మెన్ చరవాణి పోగొట్టుకోవడం జరిగింది.

## కేంద్రమంత్రి జార్జి కొరియన్‌ను కలిసిన వెంకటేష్

చిట్యాల, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త



బీజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి వచ్చిన కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డైరీ, మైనార్టీ సహాయక మంత్రి జార్జ్ కొరియన్‌ను బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిట్యాల మండలంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని కేంద్రమంత్రి కోరినట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

## అధికారుల కనుసన్నల్లోనే ఖనిజ సంపద రవాణా

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య**

చిట్యాల, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

అధికారుల కనుసన్నల్లోనే మండలంలోని నవాబుపేట గ్రామ శివారు వెలిశాల గుట్టల నుండి అక్రమంగా ఖనిజ సంపద దోపిడికి గురవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య ఆరోపించారు. ఈ మేరకు వెలిశాల గుట్టల వద్ద నిలువచేసిన లాట్రిక్ రాశులను ఆయన నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ నవాబుపేట గ్రామ శివారు వెలిశాల గుట్టల నుండి ఖనిజం సంపదను ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు అక్రమంగా తరలిస్తున్నారని మండిపడ్డారు. నిత్యం కొనసాగుతున్న అక్రమ రవాణను అరికట్టాల్సిన రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఖనిజ సంపద వ్యాపారాన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల మహేష్, నియోజకవర్గ ఇన్చార్జి శీలపాక హరీష్ తదితరులు ఉన్నారు.



## వృధాగా పోతున్న కెనాల్ కాలువ నీటిపై స్పందించిన పోలీసులు

రఘునాథపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :

మండలంలోని మంగలిబండ తండా సమీపంలో అశ్వరావుపల్లి రిజర్వాయర్ కనాల్ కాలువ తెగి నీరు వృధాగా పంటపొలాల్లోకి వెళ్లి రైతులకు పంటనష్టం జరుగుతున్న విషయాన్ని పలు వార్తాపత్రికల్లో ప్రచురితమైన విషయం విధితమే. కాగా దీనిపై రఘునాథపల్లి ఎస్ఐ డి.నరేష్ స్పందించి ఆదివారం ఇరిగేసన్ డీఈతో ఫోన్‌లో మాట్లాడుతూ అశ్వరావుపల్లి రిజర్వాయర్‌నుంచి చీటకోడూరు కు వెళ్లే కెనాలు కాలువ నీరు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలువ తెగిపోవడంతో నీరు వృధాగా పంటపొలాల్లోకి వెళ్లుతుండడంతోరైతులకు నష్టం కలుగుతుందని వెంటనే కాలువ మరమ్మతులు చేపట్టి వృధాగా పోతున్న నీటిని తిరిగి కాలువ ద్వారా వెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరగా సోమవారం కెనాల్ కాలువ మరమ్మతు పనులు చేపట్టి పనులు పూర్తిచేస్తామని ఇరిగేషన్ డీఈ ఎస్ఐతో చెప్పడం జరిగిందన్నారు.

## పోక్సో కేసు నమోదు

బచ్చన్నపేట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :

మైనర్ బాలికపై నమ్మబలికి మోసం చేసినందుకు సదరు వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహితుడు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను నమ్మించి పలు మార్లు అత్యాచారినికి పాల్పడినట్లు బాధితురాలు తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సంబంధిత నిందితుడిని అదుపులోకి తీసుకుని అతడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు కేయూలో సింపోజియం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డికేడల్ డెవలప్‌మెంట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఇష్యూస్ అండ్ చాలెంజస్ అనే అంశంపై సెనెట్ హాల్‌లో ఈనెల 23న (సోమవారం) ఉదయం 10.30గంటలకు సింపోజియం నిర్వహిస్తామని సింపోజియం అధ్యక్షులు పాలకమండలి సభ్యులు యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సురేష్‌లాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య హరగోపాల్ ప్రత్యేక అతిథిగా ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం, కీలకోపన్యాసకులుగా ఆచార్య నరసింహారెడ్డి, మరొక అతిథి కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు.

## ప్రైవేటు సెక్యూరిటీ, ఓబీవర్కర్లకు లాభాలవాటా చెల్లించాలి

**- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి**

**ఎస్వోటూ జీఎంకు ఐఎఫ్‌టీయూ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :

సింగరేణి లాభాలవాటా కాంట్రాక్టు కార్మికులతో పాటు ఓబీవర్కర్లకు, ప్రైవేటు వాహనడ్రైవర్లకు, సెక్యూరిటీగార్డులకు ఇవ్వాలని కోరుతూ మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం వెంగలరావుకు నాయకులు వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థ యాజమాన్యం అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు.

## సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నాను జయప్రదం చేయాలి

బచ్చన్నపేట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :




హైదరాబాద్‌లో జరిగే లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర ఆనందం పిలుపునిచ్చారు. సీపీఎం కార్యాలయంలో సీఐటీయు మండల కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర ఆనందం హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డుస్కీంలను ఇన్సూరెన్స్‌కు కంపెనీలకు ఇవ్వవద్దని, ప్రభుత్వం బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను కార్మికులకు అందించాలని అన్నారు. నేడు సోమవారం హైదరాబాద్‌లో జరిగే లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి అన్నెబోయిన రాజు, జిల్లా కమిటీ సభ్యుడు గంగరబోయిన మల్లేశ్, రాజ్, గుడికందుల నాగరాజు, గుండా రవి, బుర్రి సుధాకర్ పాల్గొన్నారు.

## మాలోతు ఆలా ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

**-మండల వెంకన్న**

కురవి, సెప్టెంబర్22,ప్రభాతవార్త:



సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి డివిజన్ కమిటీ సభ్యుడు మాలోతు ఆలా ఆశయ సాధనకై ఉద్యమించాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని రాజులో శివారు బాలుతండాలో సామ పాపయ్య అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో వారు పాల్గొని ఆలా స్మారక విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ ఆలా మరణం తన కుటుంబానికే గాక విప్లవోద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. దోపిడి, పీడన లేని సమసమాజం రావాలంటే విప్లవ మార్గమే సరైందని నమ్మి తన తుదిశ్వాస వరకు పోరాడాడని అన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం పూటకో పార్టీ మార్చే ఈ రోజుల్లో కామ్రేడ్ ఆలా ప్రజల కష్ట,సుఖాలలో భాగం పంచుకోవడం సహసంతో కూడుకుందని, విప్లవ పార్టీ నిర్మాణానికి కట్టుబడి నిస్వార్థంగా పనిచేశాడన్నారు. అతని ఆశయ సాధనకై పోరాడుదామని పిలుపునిచ్చారు. ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, లింగన్న, సద్దురు, ఉద్దుల లింగన్న, ఆలకుంట్ల సాయిలు, యాకయ్య, పర్వత కోటేష్, లక్ష్మయ్య, లాలయ్య, రామ్మూర్తి, సైదులు, వీరన్న, శంకర్, సురేష్, నరేష్, గణేష్, యాకయ్య, కల్పన, సునిత, యాకాంబ్రం, బిక్షం, రవి, కోబాల్, బాలునాయక్, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ

మహబూబాబాద్, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):



మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కు పితృవియోగం కలిగింది. విషయం తెలుసుకున్న గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్, ఎంఎస్‌పి జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్యలు వారి స్వగ్రామం తొర్రూరు మండలం బాలాజీతండాకు వెళ్లి శంకర్‌నాయక్ తండ్రి కిష్టనాయక్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట ఎం.డి రజియా, పొలెపాక ప్రవీణ్, చెలగొల వెంకన్న, బొడ సుమిత్ర, బిక్షపతి, సైదులు, రమేష్ ఉన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి

### -రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు వెంకన్న

మరిపెడ, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):



దీర్ఘకాలింగా ఉన్న రేషన్ డీలర్ల సమస్యల సాధన కోసం తలపెట్టిన బహిరంగ సభను జయప్రదం చేయాలని మరిపెడ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు అనంతగిరి వెంకన్న డీలర్లకు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహ ఆవరణలో వారు మాట్లాడుతూ ఈ నెల 24న హైద్రాబాద్‌లోని పటాన్ చెరువు లోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే భారీ బహిరంగ సభకు డీలర్లు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస గౌరవ వేతనం రూ.5వేలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా క్వింటాకు రూ.300 కమిషన్ ఇవ్వాలని లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఐక్యతతోనే తమ హక్కులు సాధించుకోవాలన్నారు. వారి వెంట మండల రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

## నేర రహిత మండలంగా తీర్చిదిద్దాలి

### -మరిపెడ సిఐ రాజ్‌కుమార్‌గౌడ్

మరిపెడ, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):



మరిపెడ మండలానిన నెరరహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నట్ల రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని సిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా ఎండు గంజాయిని మహబూబాబాద్ నుండి మరిపెడకు తరలిస్తున్న సునావత్ ప్రవీణ్, వాంకుడోతు యశ్వంత్ సాయి అనే ఇద్దరు వ్యక్తులను మరిపెడ ఎస్సై సంతోష్ పురుషోత్తమాయగూడెం వద్ద వారిని అదుపులోకి తీసుకొని 3కేజిల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రజలు అక్రమాలకు పాల్పడకుండా సుఖసంతోషాలతో జీవితాలను గడుపాలని, అతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న ఆశతో అక్రమాలకు పాల్పడి కటకటాల పాలు కావొద్దని తెలిపారు. వారి వెంట ఎస్సైలు సతీష్‌కుమార్, సంతోష్, సిబ్బంది ఉన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై సంతోష్‌ను సిఐ రాజ్‌కుమార్ అభినందించారు.

## విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిండుప్రాణం బలి

గార్ల, సెప్టెంబర్22 (ప్రభాతవార్త):

విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బంగారుభవిష్యత్ ఉన్న ఓనిండుప్రాణం గాలిలో కలిసిపోయిందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఒరైతు పంటపొలానికి పూమ్యతండా గ్రామానికి చెందిన నితిన్(20) అనే యువకుడు పురుగుల మందు స్ప్రే చేయడానికి వెళ్ళి తెగిపడి ఉన్న విద్యుత్ తీగతగిలి మృతి చెందగా మృతదేహాన్ని ఆయన సందర్శించి మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చారు. గతంలో కూడ విద్యుత్ తీగలు తెగి రెండు పాడిగేదేలు మృతి చెందాయని, ఈప్రాంతంలో విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో కిందకు వెలాడుతున్నా సంబందిత అధికారులు సరిచేయకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. చెతికందిన కొడుకు మృతిచెందడంతో దిక్కుతోచని స్థితిలో నిరుపేద తల్లిదండ్రులు ఉన్నారని, మృతుడి కుటుంబానికి 25లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతికి కారణమైన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):



మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా పట్టణంలోని కంకరబోర్డ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వరుణ్ కౌశిక్, ఎల్ఐసి నయీం, నజీర్, ఇమ్రాన్, అఫ్జల్, ఫరీద్, కంకరబోర్డ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంసి స్థల వివాదంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునికి సంబంధం లేదు

### -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

బయ్యారం, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):



బయ్యారం మండలకేంద్రంలో సిఎంసి స్థల వివాదంలో మండల అఖిలపక్ష కమిటీ నుండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి తప్పుకుంటున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంసి స్థల వివాదం అధికారులు చూసుకుంటారని పార్టీపై తప్పుడు సంకేతాలు పోతున్న విషయాన్ని ఆలస్యంగా గ్రహించి వివాద రహితునిగా పక్కకు ఉంటున్నట్లు తెలిపారు. కొంతమంది పార్టీ పరువును బజారుకు ఈడుస్తు పార్టీని నవ్వులపాలు చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎంసి స్థల వివాదంలో తలదూర్చడం నేరంగా భావిస్తున్నట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గమనించాలని కోరారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి దుండి వీరన్న

మరిపెడ, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దుండి వీరన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గాలివారిగూడెంలో జరిగిన బిసి డబ్ల్యూఎఫ్, సిఐటియు జనరల్ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రతి మండలంలో వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం వెచ్చించిన నిధులను కేంద్ర ప్రభుత్వం దారిమళ్లించిందని ఆరోపించారు. సివిల్ సప్లై కార్మికులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ చెకప్ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చుచేసిందని తెలిపారు. ఇ-శ్రం కార్డులను ప్రవేశపెట్టి కార్మికులను గందరగోళానికి గురిచేస్తున్నారన్నారు. కార్మికుల హక్కులను రక్షించుకోవడం కోసం కార్మికలోకం పోరాటంలోకి రావాలని కోరారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఈ నెల 23న తలపెట్టిన ఛలో హైద్రాబాద్‌కు కార్మికులు పెద్దసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, మండల కార్యదర్శి యాదగిరి, ముత్తయ్య, శ్రీనివాస్, పాపయ్య, రామయ్య, వెంకన్న, చంద్రశేకర్, భద్రయ్య, రమేష్, మహేష్, శ్రీను, ఉప్పలయ్య, వెంకన్న, నర్సయ్య, హుస్సేన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ సెప్టెంబర్22,(ప్రభాతవార్త):



మిలాదున్నబి మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లింల ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ఎన్‌జీవోస్ కాలనీ నూరు మజీద్ నుండి నందమూరి నగర్, నెహ్రూసెంటర్ మీదుగా ఫిష్ మార్కెట్ నుండి ఈద్గా బజారు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి అరుణ్, ఆసిఫ్, అన్వర్, అఫ్రాన్, సహిద్ మౌలానా, ఖలీల్, అసద్, ఖాజాపాషా, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫర్ ఇండియా కంపెనీ వరద బాధితులకు సాయం

### -ప్రముఖ వ్యాపార వేత్త చిందిరాల జ్ఞానేశ్వర్

మహబూబాబాద్, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):




ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన బాధితులకు ప్రముఖ వ్యాపారవేత్త చిందిరాల జ్ఞానేశ్వర్ ఇన్‌ఫర్ ఇండియా కంపెనీ హైద్రాబాద్ వారి సహకారంతో సుమారు 2లక్షల విలువైన నిత్యవసర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో కంపెనీ బృందం మహబూబాబాద్‌కు చేరుకొని నష్టాన్ని అంచనా వేశారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని సిపిఐ కాలనీ, కురవి గేట్ అండర్ బ్రిడ్జి, జిల్లాలోని రావిరాల గ్రామంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇలాంటి విపత్తు రావడం చాలా బాధాకరం అని మా వంతు సాయంగా 2లక్షల విలువైన నిత్యవసర సామాగ్రిని బాధితులకు అందజేశామన్నారు. ఆస్తి నష్టం జరిగినా ప్రాణనష్టం జరుగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నామన్నారు. గత 50యేండ్ల కిందట విపత్తు వచ్చిందని మరల ఇప్పుడు విపత్తు సంభవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పొనకం ప్రవీణ్, రేపల నాగేంద్ర, విజయ్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మరో లారీ

### -వ్యక్తి మృతి

మరిపెడ, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):

ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఎల్లంపేట స్టేజి వద్ద ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన లారీ ఖమ్మం నుండి వరంగల్ వెళ్తుండగా మండలంలో ఎల్లంపేట స్టేజి వద్ద రోడ్డు ప్రక్కకు లారీ ఆపి సేద తీరుతున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ రాంబాబు నిద్రిస్తూ లారీని క్లీనర్‌కు అప్పగించగా క్లీనర్ నడుపుతూ నిద్రమత్తులో ఆగిఉన్న లారీని ఢీకొట్టాడు. దీంతో పక్కనే నిద్రిస్తున్న లారీ డ్రైవర్ రాంబాబు(37)అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న మరిపెడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి : సిఐ జగదీష్

తొర్రూరు,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
మానసికోల్లాసానికి క్రీడలో ఎంతగానో ఉపయోగపడ్తాయని,యువత క్రీడల్లో రాణించాలంటే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తొర్రూరు సిఐ జగదీష్ అన్నారు.ఆదివారం తొర్రూరు సర్కిల్ పోలీసులు,తొర్రూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా సహోదరులతో కలిసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను యతిరాజరావు స్టేడియంలో నిర్వహించారు.ఈ సందర్భంగా క్రికెట్ క్రీడను ప్రారంభించి టిడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్,శాట్ అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డిలతో కలిసి సిఐ మాట్లాడుతూ....క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,క్రీడల నిర్వహణకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.కాగ నిర్వహించిన ఈపోటీలో



తొర్రూరు సర్కిల్ పోలీస్ టీం విజయం సాదించింది.క్రీడలో సిక్సులు కొట్టిన క్రీడాకారులకు తొర్రూరు మున్సిపల్ 8 వార్డు కౌన్సిలర్ సర్కూటి గజానంద్ రూ.516ల చొప్పున అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉపేందర్,రాజు,రమేష్,బాబు,క్రాంతికిరణ్,సురేష్ ,ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు నాగపురి అశోక్ గౌడ్, వెంకటరమణ,కృష్ణప్రసాద్,నారాయణ రాజు, వినోద్‌రెడ్డి, సదాశివుడు, యాదగిరినాయక్,సాంబశివ,రాంబాబు,ఆకుతోట యాకన్న, శ్రీకాంత్, సంతోష్, బాస్కర్, వీరన్న, సురేష్, అమీర్, మహేష్, అంజనేయులు, రాజు,నిమ్మల రవి, మనోహార్, స్వామి,రాజేందర్,శ్రీనివాస్,కార్తీక్,శేఖర్‌లతోపాట ు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అనుమానస్పద స్థితిలో ఓరిస్సా కార్మికుడు మృతి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం శివారు మీథ్యాతండాకు పరిధిలోని రత్నశిల క్వారీలో ఒరిస్సాకు చెందిన కార్మికుడు మోహిత్ (26) అనుమానస్థితిలో క్వారీ నీటి గుంటలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకోగా,మృతికి సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతుల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి

-సిపిఎం డిమాండ్

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ నర్సంపేట మండల కమిటీ సమావేశం ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బుర్రి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి హామీ ఇచ్చిన ప్రకారం దాదాపు 42లక్షల మందికి పూర్తిస్థాయిలో అప్పు మాఫీ కావాల్సి ఉండగా ఈ రోజు వరకు సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు కావడం జరిగిందని,2లక్షలకు పైగా బ్యాంకుల్లో అప్పు ఉన్న రైతులకు ఈ రోజు వరకు అప్పు మాఫీ కాలేదు అని పైన పేర్కొన్న రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత 15రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా సమ్మయ్య మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజనోల్ల రైతాంగానికి ఇవ్వాల్సిన రైతు భరోసాను ఈ రోజు వరకు ఇవ్వలేదని ఎన్నికల ముందు రైతు భరోసాను ఎకరాకు 15వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని చెప్పినప్పటికీ ఈ రోజు వరకు అమలు కావడం లేదన్నారు.ఇప్పటికైనా పూర్తిస్థాయిలో 2లక్షల రుణమాఫీ రైతు భరోసా అమలు చేయాలని లేనిచో రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తి పెద్ద కట్టయ్య, బి.మలహాళ్ రావు, కట్కూరి శ్రీనివాస రెడ్డి, పెండ్యాల సారయ్య, భసిక మొగిలి, ఎస్కె అన్వర్, రుద్రరపు లక్ష్మీ పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



వికసిత భారత్ లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టడంలో మనం కూడా భాగస్వామ్యం కావడం కోసం అతిపెద్ద కార్యకర్తల సమూహం గల భారతీయ జనతా పార్టీలో చేరాలని మాజీ పట్టణ అధ్యక్షులు జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ పిలుపునిచ్చారు.బూత్ 152 అధ్యక్షులు రమేష్ పాండ్య ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ భారత దేశ అభివృద్దే ధ్యేయంగా దేశంలో వివిధ సామాజిక వర్గాల అభ్యున్నతికి ఎన్నో పథకాలను అందిస్తూ ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రస్థానంలో నిలుపేందుకై భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు.ఎందుకంటే ఎస్సీ,ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతి ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని,ఇతర పార్టీలు వాళ్ల పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో అబద్దపు ప్రచారాలు చేసిన దేశ వ్యాప్తంగా ప్రజలు బిజెపి పార్టీకే పట్టం కట్టారని గత ప్రభుత్వాల పాలనలో అభివృద్దిలో ఎక్కడో ఉన్న మన దేశాన్ని ప్రపంచం మొత్తం అభివృద్ది పథంలో ముందుకెళ్తున్న మనవైపు చూసేలా చేసిన ఘనత నరేంద్రమోదీ దన్నారు. ఈ ఘనతతో మనం కూడా భాగస్వామ్యం కావడం కోసం 8800002024 మిస్డ్ కాల్ ఇచ్చి భారతీయ జనతా పార్టీలో చేరాలని కోరుతూ పలువురి దగ్గరకు వెళ్లి స్వయంగా వారితో సభ్యత్వం చేయించారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్సింహులపేట,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



10వ తరగతి 2002..2003 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుని కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు.మండలంలోని జయపురం గ్రామానికి చెందిన దారం ఉప్పలయ్య (36) ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలుపడంతోపాటు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు బండి రమేష్,బీసవెల్లి రమేష్,కోడి సంపత్, ధర్మారావు బాబు,భూక్య రవి,జి రవి,బోరు రాజ్, లింగన్న, దప్పుకాటి అశోక్,గాజుల సతీష్,ఎం కొంరయ్య,రామాచారి.శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగికి బదిలీలు సహజం



నర్సింహులపేట,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని జిల్లా దూపదీప నైవేద్యాల అర్చక సంఘం అధ్యక్షులు కృష్ణమాచార్యులు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన విడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. .మహబూబ్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నందనం కవిత ఇటీవల బదిలీల్లో బాగంగా పరకాలకు బదిలీ అయ్యారు,ఈ నేపధ్యంలో జిల్లా జిల్లా దూపదీప నైవేద్యాల అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించి,ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వేణుగోపాల్,శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు నందనాచార్యులు,వివిధ మండలాల అర్చకులు,జూనియర్ అసిస్టెంట్ మార్కు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం మహిళల తిప్పలు

### ఖాళీ బిందెలతో మహిళల నిరసన

చిన్నగూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
చుక్క నీటి కోసం మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న మండలంలోని పగిడిపల్లి గ్రామంలో నెలకొంది.ఆదివారం మహిళలు కాళీ బిందెలతో నిరసన తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం పగిడిపల్లి గ్రామంలో గత 22రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి విద్యుత్ స్థంభాలు, మిషన్ భగీరథ పైపులు ధ్వంసం కావడంతో మరామత్తు పనులు



చేయకపోవడంతో త్రాగునీరు రావడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీరు త్రాగడం వలన రోగాల బారిన పడాల్సి వస్తుందన్నారు. ప్రత్యేక అధికారి కనీస స్పందన కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అధికారులు సైతం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన నీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా మండలకేంద్రం చిన్నగూడూరులో స్థానిక ముత్యాలమ్మ బజార్ నుండి 1వ వార్డు వరకు నీటి సరఫరా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసనలో మహిళలు బుచ్చమ్మ, వీరమ్మ, పూలమ్మ, సింధూజ, లక్ష్మీ, సైదమ్మ గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిని కలిసిన సతీష్‌గౌడ్

*గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*



టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మండలానికి చెందిన యూత్‌కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి అధ్యక్షుడిగాఇటీవల మహే ష్కుమార్‌గౌడ్ భాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనను కలిసిన క్రమ ంలో శాలువాతో సన్మానించారు. అనంతరం రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలను కూడా అదేరోజు మర్యాదపూర్వకంగా కలిసిన సతీష్‌గౌడ్ వారిని శాలువాలతో సన్మానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీ యూత్‌నాయకుల కృషి ఎంతో ఉందని, వారికి సముచితస్థానాలు కల్పిస్తామని వారు హామీ ఇచ్చినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు. పార్టీ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదులో రాష్ట్రస్థాయిలోనే తాను ముందు వరసలో నిలిచిన విషయాన్ని వారు గుర్తు చేసి అభినందించినట్లు తెలిపారు.

## మిత్రుడి జన్మదినం రోజు పండ్లు పంపిణి

*గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*



ఆరు మాసాల క్రితం విద్యుద్ఘాతానికి గురై అకాల మరణం చెందిన గూడూరు యువకుడు గంప సౌమితేష్(సాయి) జన్మదినం సందర్భంగా ఆదివారం అతని స్నేహితులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. అర్థాంతరంగా తమకు దూరమైన స్నేహితుడి జ్ఞాపకాలు స్మరించుకుంటూ అతనికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయి సోదరుడితో పాటు పలువురు మిత్రులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన హెచ్‌ఎంకు వీడ్కోలు

*గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన బండావత్ సాయిబాబాకు ఆ పేయూనిట్ పరిధిలోని ఉపాధ్యాయులు ఆదివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈమేరకు మండలంలోని వట్టెవాగు సమ్మక్క-సారాలమ్మ జాతర ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయిబాబాను, ఆయనతోపాటు ఆ పేయూనిట్ పరిధిలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను కూడా శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు దారం స్వామి, ముయ్యబోయిన వెంకన్న, మోకాళ్ల వెంకన్నలతోపాటు వాలు, సమ్మయ్య, శంకర్, రమేష్, బాలాజి తదితరులు పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం

*గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*

మతి స్థిమితం సరిగా లేని మండలంలోని రాములుతండాకు చెందిన నూనావత్ నరేష్ (28) అనే యువకుడు ఈనెల 17 రాత్రి ఇంటి నుండి ఆదృశ్యమైనట్లు గూడూరు ఎస్‌ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఆరోజు రాత్రి ఇంట్లో నుండి వెళ్లిపోయిన నరేష్ ఎంతకు తిరిగిరాకపోవడంతో ఆయన ఆచూకి కోసం విఫలయత్నం చేసినట్లు నరేష్ తండ్రి స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు, నరేష్ ఇంట్లోనుండి వెళ్లినప్పుడు నలుపు రంగు ప్యాంటు, ఉదారంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడని, ఇతని ఆచూకి తెలిసిన వారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్‌ఐ కోరారు.

## జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులుగా మల్లగారి శ్రీనివాస్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ 2024-26 సంవత్సరానికి గాను వాసవి నిత్యాన్నదాన సత్రం సురేంద్రపురిలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా మహాసభ నాయకులు ఆగిరి వెంకటేష్, సరాబు లక్ష్మణ్ హాజరు కాగా ఎన్నికల ప్రక్రియలో మల్ల శ్రీనివాస్ ఒక్కేరే నామినేషన్ వేయడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా మల్ల గారి శ్రీనివాస్ ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి ప్రకటించారు.మహాసభ నాయకులు పాల్గొన్నారు.

## సాయం కోసం చిరువ్యాపారి ఎదురుచూపు

### వర్షాలకు ఉపాధి కోల్పోయిన భాధితుడు

*కేసముద్రం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలకు తన దుకాణంలోని సరుకులు కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోయిన స్థానిక చిరు వ్యాపారి ఎలుగు వెంకన్న ప్రభుత్వ సాయం కొరకు ఎదురు చూస్తున్నాడు. కేసముద్రం స్టేషన్ లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన వెంకన్న గత 20 సంవత్సరాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓ మడిగెలో చిరువ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. దేవుడి పూజా సామాగ్రి, దేవుళ్ల ఫోటోలతో పాటు ఇతర సామాగ్రిని తన దుకాణంలో విక్రయించేవాడు. కాగా ఇటీవలి భారీ వర్షాలకు సంభవించిన వరదలతో దుకాణం దెబ్బతినగా అందులోని వస్తుసామాగ్రి పూర్తిగా వరదపాలైపోగా వెంకన్న తీవ్రంగా నష్టపోయాడు, దీంతో ఉపాధి కోల్పోయిన వెంకన్న కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. వరద కారణంగా దుకాణం కొట్టుకుపోవడం వల్ల రూ.2 లక్షల నష్టం వాటిల్లినట్లు వెంకన్న విలపిస్తూ తెలిపాడు. తన పరిస్థితిని అధికారులు గుర్తించి తగిన సహకారం చేయాలని, ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని వెంకన్న వేడుకుంటున్నాడు.

## ప్రమాద బాధితుడికి పరామర్శ

*కేసముద్రం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*



మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ యువకుడు గైరబోయిన నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతుండగా మెపా అధ్యక్షుడు పులి దేవేందర్‌తో పాటు పలువురు రాష్ట్ర కమిటీ ప్రతినిధులు పరామర్శించారు. ఈమేరకు ఆదివారం నవీన్‌ను కలిసిన వీరు చికిత్స నిమిత్తం తమ వంతు సాయంగా రూ.5వేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో చిరుత వెంకన్న, నేరటి రాజు, దండు చిరంజీవి, పెండ్యాల కృష్ణ, దుండి అశోక్, తోట రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాంపై దాడి సభ్య సమాజం తలదించుకునే ఘటన

### -దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాంపై దుండగులు చేసిన దాడిని ఖండిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అధ్యక్షులు ఇటుకల దేవేందర్ మాదిగ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ.. దాడి చేసి దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రపంచం మేధావిగా సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సు కోరి భారత రాజ్యాంగాన్ని అందించడాని అటువంటి మహనీయుని జీవిత చరిత్ర తెలుసుకోకుండా ఆయన సమ సమాజ నిర్మాత అని ఇటువంటి దుశ్చర్యలకు ఎవరు పాల్పడుకుండా మహనీయుల విగ్రహాల వద్ద నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. సమాజ విద్రోహ సంఘటనలకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపక నర్సింహ, దర్గాయి హరిప్రసాద్, సిర్పంగా శివలింగం, ఆనంపట్ల కృష్ణ, బర్రె సుదర్శన్, కాంచపల్లి నర్సింగ్ రావు, సిరిపంగా సుభాష్, గ్యాస్ చిన్న, నరికకడప మధు మాదిగ, అందే సాయి, బద్దుల సత్యనారాయణ, డాకురి ప్రకాష్, బండారు బల్ నర్సింహ, బండారు స్వామి తదితరులు పాల్గొన్నారు.






## మురుగునీరు రోడ్డు మీదకు రాకుండా మరమ్మత్తులు చేయాలి

### -సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బీనపల్లి నుండి కనుముక్కల గ్రామానికి వెళ్లే దారిలో భీమనపల్లి గ్రామానికి చెందిన మొత్తం మురుగునీరు రోడ్డుమీదికి వదలడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సభ్యులు మంచాలమధు, కల్కూరి బిక్షపతి, తిరుమలేష్, శ్రీధర్ యాదవ్, అశోక్, వెంకటేష్, బాలరాజు, ప్రభాకర్, శ్రీను, ఆనంద్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*గుండాల ప్రభాతవార్త:*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వట్టిపల్లి మల్లయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. అతని కుటుంబాన్ని గ్రామ యువకులు పరామర్శించి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతరబోయిన శీను, వల్లలా మహేష్, తాళ్లపల్లి మహేష్, వేణు, ఉమేష్, తల్లము ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో శ్రీ శ్రీమన్నారాయణ మహిళా బృందం సామూహిక పారాయణం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీ శ్రీమన్నారాయణ మహిళా సంఘ బృందం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, ర్యాపాక వైష్ణవి, అనిత తదితరులు ఉన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు చెప్పారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులను పలకరిస్తూ వివరాలు తెలుసుకొని

### విద్యార్థులతో కలెక్టర్ అల్పహారం

**దుగ్గొండి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి దుగ్గొండి మండలంలో ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ముందుగా ఉదయం ఆరు గంటలకే నేరుగా కలెక్టర్ మండలంలోని మల్లంపల్లి కస్తూర్భా గురుకులానికి చేరుకున్నారు. విద్యార్థుల వివరాలు తెలుసుకొని పరిసర గదులను పరిశీలించారు. అనంతరం దుగ్గొండిలోని బీసీ హాస్టల్‌కు చేరుకొని గదులు, వసతులు, ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయో స్వయంగా పరిశీలించారు. అలాగే గిర్నిబావిలోని మహాత్మజ్యోతిరావుపూలే గురుకులానికి చేరుకొని విద్యార్థులకు సంబందించిన రికార్డులు, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన ఏర్పాట్లు ఎలా ఉన్నాయో పరిశీలించారు.

**విద్యార్థులను పలకరిస్తూ....**

ఉదయమే జిల్లా కలెక్టర్ గురుకులాన్ని సందర్శన చేయడంతో మండలంలోని అధికారులు ఉరుకులు, పరుగులు తీశారు. ఆకస్మిక తనిఖీతో అప్రమత్తమైన విద్యార్థులు, ప్రిన్సిపాల్లు వెంటనే రోజు వారి పనులను వేగవంతం చేశారు. గురుకులానికి వచ్చిన కలెక్టర్ విద్యార్థులను పలకరిస్తూ వారి యోగ క్షేమాలు, చదువులు వంటి విషయాలను తెలుసుకున్నారు. అలాగే ఆయా గురుకులాల్లోని భోజనశాల, మరుగుదొడ్లు, వంటగదులు, విద్యార్థులు ఉండేగది వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి భోజనం ఎలా చేస్తున్నారో నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థులతో కలెక్టర్ అల్పహారం....**

కాగా జిల్లా కలెక్టర్ గిర్నిబావిలోని గురుకులంలో విద్యార్థులతో కలిసి ఉదయం అల్పాహారం తీసుకున్నారు. రోజు వారీ అల్పాహారం, మధ్యాహ్నభోజనం ఎలా అందిస్తున్నారో అక్కడి సిబ్బందిని తెలుసుకొని వారికి సలహాలు సూచనలు అందించారు. ముఖ్యంగా పౌష్టికాహారం ఉండాలని, పరిశుభ్రతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా గురుకులాల్లో సైతం ఉపాధ్యాయులకు, వార్డెన్లతో మాట్లాడి తగిన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి సోమవారం నర్సంపేటలోని జిల్లా ఆసుపనరతి వైద్యులచే విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ తనిఖీలో ఎంపిడివో డాక్టర్ అరుందతి, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.





## 42 అడుగుల భారీ గణపతి విగ్రహం నిమజ్జనం

### పెద్దఎత్తున తరలి వచ్చిన భక్తులు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



హైదరాబాద్ ఖైరతాబాద్ తరహాలో ఓరుగల్లు నగరంలోని ఎల్లంబజార్‌లో ఆకుతోట సంజు ఆధ్వర్యంలో 42 అడుగుల భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 15 రోజుల పాటు నిత్యం హోమాలు, యజ్ఞాలు, ప్రత్యేక పూజలు అందుకున్న గణనాధున్ని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝూతో పాటు ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, ఉమ్మడి జిల్లాల నలుమూలల నుంచి భక్తులు, పుర ప్రముఖులందరూ దర్శించుకున్నారు. 15వ రోజు ఆదివారం చివరిగా విశేష పూజలు అందుకున్న ఆ భారీ గణపతి విగ్రహాన్ని మండపంలోనే పాలతోనూ. అగ్నిమాపక ఫైరింజన్లతో నిమజ్జనం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది.



## ఎమ్మెల్యే దొంతిని కలిసిన ఫర్టిలైజర్స్ అసోసియేషన్

**నల్లబెల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

ఇటీవల నల్లబెల్లి మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కమిటీ పాలకవర్గం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేయడంతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు రాజకీయాలకు అతీతంగా సంబధిత అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కాసం మదన్మోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు దేవాసుధీర్‌బాబు, కార్యదర్శి ఎండి ఖాజామైనోద్దిన్, కోశాధికారి మామిండ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు గోనె వీరస్వామి, తిప్పని శ్రీనివాస్, శివనాత్రి శ్రీనివాస్, బత్తిని మహేష్, కూస రమణారెడ్డి, డాగల రాజేష్ పాల్గొన్నారు.



## కౌన్సిల్ సమావేశం వేళ..కార్పొరేటర్లకు కూల్ ఆఫర్స్

### నిధులతో ఎర..విహార యాత్రలకు లక్షల్లో ప్రతిపాదనలు

### దగ్గర పడుతున్న పదవీ కాలం.. పెద్దలకు తలనొప్పి

### బల్దియాలో ఉద్యోగాల దండోరాలపై విమర్శలు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పాలన, అభివృద్ధి అయోమయ స్థితిలో ఉంది. ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం దగ్గర పడుతుండడంతో మంగళవారం బల్దియాలో జరిగే కౌన్సిల్ సమావేశంలో తమకు అనుకూల నిర్ణయాలు తీసుకునేందుకు గాను పార్టీలకతీతంగా ఒక్కటవుతున్నారు. గత కొంతకాలంగా డివిజన్ల అభివృద్ధికి నిధులు లేక అసంతృప్తితో రగిలిపోతున్న కార్పొరేట్లను మచ్చిక చేసుకోవడం కోసం ప్రస్తుతం పాలక వర్గం పెద్దలు వారికి మెగా ఆఫర్సును ఎరగా వేస్తున్నారు. ఇటీవల అడిగిన వారికి వెంటనే డివిజన్లకు నిధుల కేటాయింపు, నామినేషన్ పనులు, పైరవీలే కాకుండా స్మార్టు సిటీల అధ్యయనం పేరుతో విహార యాత్రకు తీసుకెళ్లాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారని సమాచారం. గత పాలక వర్గం 2021లో తీసుకున్న నిర్ణయాలతో బల్దియా ఆర్థిక ఇబ్బందుల్లో పడిందని, అదే విధానాన్ని ప్రస్తుతం ఉన్న పాలకవర్గం కూడా అనుసరించేందుకు కార్యచరణ రూపొందించింది. గ్రేటర్ నగర ప్రజలు పన్నులు రూపంలో చెల్లిస్తున్న ప్రజాధనాన్ని ఫలహారంగా పంచేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు మేయర్‌తో పాటు ఉపమేయర్ ఎక్స్ఆఫిషియో సభ్యులు, కార్పొరేటర్లను స్మార్టు సిటీల సందర్శనలో భాగంగా కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం, కొచ్చి, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరానికి తీసుకెళ్లేందుకు ఇంజనీరింగ్ విభాగం ప్రతిపాదించడమే సాక్ష్యాలుగా నిలిచాయి. ఇందుకు గాను సుమారు రూ. 30-40 లక్షల ఖర్చు అవుతాయని అంచనా వేశారు.



కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో అత్యవసర పనుల పేరుతో ఇప్పటికే రూ. 5 లక్షల చొప్పున నామినేషన్ పనులు ఇచ్చేశారు. మరికొందరి కార్పొరేటర్లకు రూ. 30-30 లక్షల నిధులు కేటాయించారు. బల్దియాలో కొత్తగా 250 మంది తాత్కలికంగా కార్మికులను తీసుకోవాలని ప్రతిపాదించడంతో పాటు కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ల సిఫార్సులు అమలు చేయాలని చూస్తున్నారు. గతంలో లాగే మళ్లీ ఉద్యోగాల పేరిట డబ్బులు దండుకోవడానికి ఉద్యోగాల నియామకాలను ముందుకు తీసుకొచ్చారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం బయటకి రాగానే చాలామంది ఉద్యోగాలు పొందేందుకు మళ్లీ కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో 452 తాత్కలిక ఉద్యోగ కార్మికులను నియమించారు. కాని అందులో దాదాపు 270 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని సమాచారం. అసలు పని చేయకుండానే నెలనెలా జీతాలు కూడా పొందుతున్నారు దీంతో నెలనెలా జీతాలకు డబ్బులు సర్దుబాటు చేయడం అధికారులు తలనొప్పిగా మారింది. బల్దియాలో పెద్దల పాలన నగర అభివృద్ధి పేరిట ప్రజాధనం ఎటువైపు పోతుందో ఎవరికి అర్థం కాని పరిస్థితి నెలకొందని ప్రజలు విమర్శిస్తున్నాయి.

